విశాలాంధ్ర చందా వివరాలు

	విశాలాంధ్ర ఏజెంటుద్వారా	విశాలాంధ్ర పోస్టుద్వారా
నెలకు	రు. 7-[illegible]	[illegible]-10
3 నెలలకు	22-[illegible]	[illegible]-30
6 నెలలకు	44-00	[illegible]
సంవత్సరమునకు	88-00	[illegible]-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75801 ఉదయం ★★★ Regd. No. H/V147

విశాలాంధ్ర

104938

సంపుటి 25 సంచిక 257 | విజయవాడ 3—1—76 శనివారం | 6 పేజీలు 25 పైసలు

చదవండి!

కొత్తబాట

రాజకీయ వార పత్రిక

విడి ప్రతి 50 పైసలు

ఇవిలోకం



ముగ్గులేసుకుందామంటే వీధి లైట్లు నెలగటం లేదు. ఒక పెట్రోమాక్స్ లైటన్నా కొని పెట్టండి.

మరో యుద్ధానికి దారితీసే ఇజ్రాయిల్ ప్రభుత్వ విధానాలు

టెల్ అవీవ్, జనవరి 2

ఇజ్రాయిల్ ప్రభుత్వ రాజకీయ కార్యకలాపాలు మరో యుద్ధ ప్రమాదాన్ని పెంపు చేసేవిగా వున్నవని, ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశం ఒక తీర్మానంలో పేర్కొంది

పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యం. విల్నర్, పొలిట్ బ్యూరో సభ్యులు మీర్ విలనాయ్ దేశ రాజకీయ పరిస్థితి, పార్టీ కార్యకలాపాలు, కర్తవ్యాలపై సమర్పించిన నివేదికలను సమావేశం తప్పుపట్టింది. 197 డిసెంబరు 15 నుండి 18 వ తేదీ వరకు టెల్ అవీవ్‌లో పార్టీ 18వ మహాసభను నిర్వహించాలని కేంద్రకమిటీ నిర్ణయించింది

1967 లో ఆక్రమించిన అరబ్ భూభాగాల నుండి ఇజ్రాయిల్ వైదొలగి, పాలస్తీనా ప్రజల న్యాయమైన కోరికను హక్కులను మన్నించినపుడే ఇజ్రాయిల్ మనుగడను పరిరక్షించే సుస్థిరశాంతి ఏర్పడగలదని కేంద్ర కమిటీ స్పష్టం చేసింది.

ఎస్టోనియా సంక్షోభ పరిష్కారానికి సంబంధించిన సమస్యలపై భద్రతాసమితి రాస దేవేరా శాంతి మహాసభ తర్వాత నివారించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలు, విధానాలు వైఫల్యం చెందాయని కూడా ఇటీవలి బహిరంగ తీర్మానాలు సూచిస్తున్నాయని కేంద్ర కమిటీ తీర్మానం పేర్కొంది.

విద్యార్థి హాస్టళ్లకు చౌకగా వినిమయవస్తువులసరఫరా

న్యూఢిల్లీ, జనవరి 2

దేశంలోని వివిధ ప్రాంతాలలో గల 1978 విద్యార్థుల హాస్టళ్లకు రాయితీ రేట్లలో అత్యవసర వస్తువుల సరఫరా చేసే ఏర్పాట్లు చేయబడ్డాయి ఈ హాస్టళ్లలో 2½ లక్షలకు పైగా విద్యార్థులు వుంటున్నారు

12 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలోని డిగ్రీ కళాశాలలు. యీనాటివి హాస్టళ్లకు 134 సహకార సంస్థల ద్వారా అత్యవసర వస్తువుల సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయబడింది. గత సంవత్సరం జులై-అక్టోబరు మాసాలమధ్య ఈ హాస్టళ్లకు రు. 79-11 లక్షల విలువగల వస్తువుల సరఫరా చేయబడాయి

గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో ప్రారంభించబడిన ఈ పథకాన్ని. 20 అంశాల ఆర్థికకార్యక్రమం ప్రకటించబడిన తరువాత లక్షజనాభాగల పట్టణాలలోని హాస్టళ్లకు కూడా విస్తరింప చేయబడింది.

ఆహార ధాన్యాలు, అపరాలు, సుగంధ ద్రవ్యాలు వనస్పతి భాద్యత్రైలాలు, టీ, కాఫీ, సబ్బులు చక్కెర, రొట్టె, గ్రుడ్లు, కంట్రోలు వస్త్రాలు ఉప్పు, సైకిళ్లు, బ్యూబులు, కాగితం, ఎక్సరే ఫిల్మ్ వుస్త కాలు తదితర నేపథ్యరీ సామానులు ఈ పథకం క్రింద సరఫరా చేయబడుతున్నాయి

రాజధానిలో 16 విద్యార్థి హాస్టళ్లకు సూపరి బజార్ ద్వారా పై వస్తువులు సరఫరా చేయబడుతున్నాయి. హాస్టళ్లకు సరఫరా చేసే వస్తువులకు మూడుశాతం నుండి 4 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు. అవసరమైనచోట హాస్టళ్లకు రుణసౌకర్యాలు కూడా కలిగిస్తున్నారు.

భారత్-బ్రిటన్‌ల సంయుక్త కమిటీ త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 2

భారత బ్రిటన్‌లమధ్య ఆర్థిక, వాణిజ్య సహకారానికి సంబంధించిన సంయుక్త కమిటీ త్వరలో ఏర్పడే అవకాశం వుంది

బ్రిటన్ వాణిజ్యశాఖ కార్యదర్శి పీటర్ షోరి జనవరి 4 న భారతదేశం రానున్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపుజేసి చర్యలను గురించి ఆయన చర్చలు జరుపుతారు.

ఆయన ఇక్కడ 5 రోజులుండాడు విదేశాంగ వ్యవహారాలమంత్రి, పౌర సరఫరాల, పరిశ్రమల మంత్రి, వాణిజ్యశాఖ మంత్రి వాణిజ్యశాఖ మంత్రితోను ఆయన చర్చలు జరుపుతారు.

త్రిపోలీలో ఆఫ్రో-ఆసియా సంఘీభావ సమావేశం

త్రిపోలీ జనవరి 2

ఆఫ్రో-ఆసియా సంఘీభావ సమావేశం నవ్వే సెప్టెంబరులో లిబియా రాజధాని త్రిపోలీలో జరుగుతుంది

సమావేశసన్నాహాల విషయమై ప్రస్తుతం ఆఫ్రో-ఆసియా కార్యదర్శివర్గంతో సంఘీభావ సంప్రదింపులు కొనసాగుతున్నాయని లిబియా వార్తా సంస్థ అర్నా తెలిపింది.

విమాన ప్రయాణీకులు మొత్తం మృతి

బిరుట్, జనవరి 2

సౌదీ అరేబియా ఎడారి ప్రాంతంలోనిన్న కూలిపోయిన విమానంలోని 82 మందిలో ఇరికి బయట పడిన వారెవరూ లేరని ఎయిర్ లైన్స్ ప్రతినిధి చెప్పారు.

తప్పిపోయిన 82 మందిలో 67 మంది ప్రయాణీకులు 15 మంది సిబ్బంది వున్నారు. 15 మంది కిల్లలుకూడ వున్నారు.

ప్రధానితో టాంజానియా ఆర్థిక మంత్రి భేటీ

న్యూఢిల్లీ, జనవరి 2

టాంజానియా, ఆర్థిక, ప్రణాళికశాఖ మంత్రి అమీర్ జమల్ నూరోజు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు

భారత దేశంతో విస్తృత ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకోవటం ఎట్ల టాంజానియాకు గల ఆసక్తిని ఆయన ప్రధాన మంత్రికి తెలియచేశారు.

భారత్-టాంజానియా సంయుక్తకమిషన్ సహాధ్యక్షునిగా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న జమల్ ప్రధానిని కలుసుకున్నట్లుగా ఆయన వెంట వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి పి ఉపాధ్యాయ కూడ వున్నారు

ఈ రోజు ఉదయమే భారతదేశం వచ్చిన జమల్ అంతకు ముందు విదేశాంగ మంత్రి శ్రీ వై బి చవాన్‌ను కలుసుకుని అరగంట పాటు చర్చించారు

బంగ్లాదేశ్ సిబ్బందిచే ట్రాలర్ల నిర్వహణ

ఢాకా, జనవరి 2

చేపలుపట్టే ట్రాలర్స్‌కు సంబంధించి సోవియట్-బంగ్లాదేశ్‌ల ఒప్పందం ముగియడంతోనిన్న 10 ట్రాలర్ల నిర్వహణను బంగ్లాదేశ్ చేపట్టింది.

అర్థరాత్రముందు సోవియట్ ట్రాలర్ బోర్డులు స్వదేశం వెళ్ళిపోయారు. మరో 70 మంది ఈ నెలలో వెళ్ళనున్నారు

ఈ ట్రాలర్స్‌ను సోవియట్ యూనియన్ బంగ్లాదేశ్‌కు బహుమతిగా ఇచ్చింది.

200 మంది సోవియట్ ట్రాలర్ సిబ్బంది, పెక్నిషియన్లు 1972 లో బంగ్లాదేశ్ వచ్చారు బంగ్లాదేశ్‌లో జరిగిన పోరాటంలో 1974 లో ముగియగా, మరొక సంవత్సరం పొడిగించడం జరిగింది.

ఈ నెల 10 న గవర్నర్‌గా సుఖాడియా పదవీస్వీకారం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 2

రాష్ట్ర గవర్నర్‌గా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఈనెల10వ తేదీన రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ తెలియజేశారు

ముఖ్యమంత్రి సచివాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న శ్రీ అవుళ సాంబశివరావు నూతన గవర్నర్ చే ప్రమాణ స్వీకారం 10 వ తేదీన 5 గంటల 5 నిమిషాలకు చేయిస్తారని తెలిపారు.

ప్రస్తుతం కర్నాటక గవర్నర్‌గా ఉన్న శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఈనెల 10వ తేదీన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడకు వస్తారు

వాస్తవానికి బొగ్గుగని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సింగరేణి కాలరీస్ ఉద్యోగులు విరాళంగా ప్రకటించిన రెండు లక్షల రూపాయలను నేడు యూనియన్ నాయకులు ప్రధానికి దెల్కయూనంలో అందచేశారని శ్రీ వెంగళరావు తెలిపారు.

జంతువులకు వారాంతపు శెలవు

టోకియో, జనవరి 2

ప్రతి సోమవారం టోకియోలోని మూడు జంతు ప్రదర్శనశాలలను మూసివేయడానికి నిర్ణయించారు

జంతుప్రదర్శన శాలలకువచ్చే ప్రేక్షకుల తాకిడి తప్పించుకొని జంతువులు అలసట పూర్తి విశ్రాంతి తీసుకొనేందుకు వీలుగా ప్రదర్శనశాలల్లోని జంతువులకు వారానికొక రోజు 'వీక్ ఆఫ్' ఇవ్వడానికి ఆ నిర్ణయం తీసుకొన్నారని జపాన్ టైమ్స్ పత్రిక తెలిపింది.

ఆదివారాలు ప్రదర్శనశాలలకు ఎక్కువ మంది ప్రేక్షకులు రావడంతో గొరిల్లాలు చింపాంజీలు లాంటి జంతువులు ఎక్కువ అలసిపోయి మర్నాడు వార్డర్స్, ప్రేక్షకుల ఎదల అల్లరిగా ప్రవర్తిస్తున్నాయని అందుచే సోమవారం శెలవు దినంగా ప్రకటించబడిందని ఆ పత్రిక తెలిపింది.

5 గురు రైల్వే ఉద్యోగుల సస్పెన్షన్

దిలాసపూర్, జనవరి 2

ఇక్కడకు 14 కిలోమీటర్ల దూరాన అగ్నేయ రైల్వేలో నిన్న జరిగిన గూడ్సు ప్రమాదాన్ని పురస్కరించుకొని 5 గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది

సస్పెండు చేయబడిన వారిలో ఇద్దరు ఇంజన్ డ్రైవరు ఒక క్యాబిన్ మెన్ కూడా వున్నారు.

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 35 సంవత్సరాల వయస్సుగల గార్డు శ్రీ ఎస్. పి. గుప్తా తుదుండాలికి రు. 500 ఎక్స్‌గ్రేషియా చెల్లించబడినట్లు డివిజనల్ సూపరింటెండెంటు తెలియచేశారు.

మార్చిలో పదవీకాలం ముగిసిన తర్వాత

"డి.యం.కె. ప్రభుత్వాన్ని కూలనీయ నివ్వరాదు"

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

మద్రాసు, జనవరి 2

ఈ సంవత్సరం మార్చిలో పదవీకాలం ముగిసిన తర్వాత డి యం కె ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులలోను కొనసాగరాదని తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

పదవీకాలం ముగిసిన తర్వాత డి యం కె ప్రభుత్వం కొనసాగటాన్ని నిరోధించే చర్యలను ఎక్కడికి చేయడానికి కాంగ్రెసు, అన్నా డి. యం కె తమిళనాడు ముస్లిం లీగ్, వీరేన అనుకూల నిండికేటులతో సంప్రదించాలని యిక్కడి జరిగిన రాష్ట్ర పార్టీ కార్యవర్గం నిర్ణయించింది

కార్యవర్గ నిర్ణయాలను కార్యదర్శి శ్రీ కళ్యాణసుందరం పత్రికా విలేకరులకు వివరిస్తూ దేశంలో విచ్ఛిన్నకర, అభివృద్ధి నిరోధక శక్తులను బలపరుస్తున్న డి. యం. కె. అధికారంలో కొనసాగినట్లయితే అత్యవసర పరిస్థితి తప్పదే దెబ్బతింటుందన్నారు

డి. యం. కె సహాయంతో పని చేసేందుకు జాతీయ వ్యతిరేక శక్తులకు తమిళనాడు ఒక కేంద్రంగా మారిపోతుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు, అవినీతిని పెంచి పోషించేందుకు గత మూడు సంవత్సరాలుగా పరిపాలనా యంత్రాంగాన్ని అధికారాన్ని డి యం. కె ఉపయోగించుకొంటున్నదన్నారు.

ప్రస్తుత పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు జరగకపోయితే మధ్యకాలంలో రాష్ట్రంగా నిబంధనలు అమలులోకి రావాలని శ్రీ కళ్యాణ సుందరం చెప్పారు

ప్రజాస్వామ్య సంఘటన నుండి కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు ఉపసంహరించుకుపోవని, అన్నా డి. యం. కె వీడిపోయిన తర్వాత 1971 లో పొందిన ప్రజాతీర్పును డి. యం. కె. కోల్పోయిందని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కళ్యాణ సుందరం అన్నారు.

ఈ సంవత్సరమే ఎన్నికలు జరగవలసిన చోటలో కమ్యూనిస్టుపార్టీ తీసుకొన్న వైఖరిని గురించి విలేకరులు అడిగినపుడు ప్రశ్నకు సమాధానమిస్తూ, "ప్రజల తీర్పును కోల్పోవటం జరగలేదు కేరళ కాంగ్రెసు మంత్రివర్గంలో చేరటంవల్ల పరిణామంగా ప్రజా తీర్పును పొందటం జరిగింది అందువల్ల మంత్రివర్గాన్ని కొనసాగించాలని కోరటంలో తప్పులేదు పై పెచ్చు 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని కేరళ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుపరుస్తున్నది

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరిచడంతోపాటు కొన్ని విషయాలలో నిర్మాణ పద్ధతులకు స్వస్తి చెప్పాలని రైతులకు గిట్టుబాటు ధరకలిగించాలని, కౌలు రుణ విముక్తి కలిగించాలని కోరుతూ 10 వేల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, కిసాన్‌సభ కార్యకర్తలు వ్యవసాయ కార్మికులు యీ రోజు తాలూకా, జిల్లా కేంద్రాలలో ఒకరోజు నిరాహారదీక్షలు ప్రారంభించారని శ్రీ కళ్యాణసుందరం తెలిపారు.



గత సంవత్సరం జనవరి 3 వ తేదీన బీహార్‌లో పాట్నాలో బాంబుదాడిలో హతుడైన మాజీ రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా స్మృత్యర్థం నేడు తంతి తపాలాశాఖ ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేస్తోంది.

శ్రీ డి.పి.సిన్హా మృతికి జాతీయ సమితి సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 2

నిన్న హైదరాబాద్‌లో జరిపోయిన కమ్యూనిస్టు నాయకులు శ్రీ డి. పి. సిన్హా అపార కృషి, ధైర్యసాహసాలు, విప్లవ కమ్యూనిస్టుదేశభక్తులు, ప్రెస్ కార్మికుల ప్రేమను, అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి అని భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నివాళులర్పించింది

శ్రీ సిన్హా జాతీయసమితికి 1964 లోను 1968 లోనూ ఎన్నికయ్యారు. భారత దేశంలో జరగవలసిన కార్మిక వర్గ ప్రచారణ, ప్రతికలను నిర్మించటంలో జీవితాన్ని పూర్తిగా అంకితంచేసిన శ్రీసిన్హా మృతిపట్ల జాతీయ సమితి సంతాపాన్ని తెలియచేసింది.

సంతాప సభ

ఆజాయిభవన్‌లో నిన్న ప్రెస్, పి టి యస్. పి. హెచ్. క్యూర కార్మికులు, కార్యకర్తలు సంతాపసభ జరిగింది.

డాక్టర్ గంగాధర అధికారి అధ్యక్షతన జరిగిన సభలో అధ్యక్షులు శ్రీరాంగే, ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరావు, శ్రీయస్.కె. కృష్ణన్, శ్రీ మూపిళ్లగుప్తా, శ్రీ యం. పరమేశ్వరన్ ప్రసంగిస్తూ శ్రీ సిన్హా తో తమకు గల సంబంధాలను గుర్తుచేసుకొన్నారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జనవరి 2

నేటినుండి నాలుగు రోజులపాటు జరుగనున్న రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం నేటి సాయంత్రం ఎన్నారా హాలులో ప్రారంభమయింది.

సమావేశానికి శ్రీ వలూరి గంగాధరరావు శ్రీ పుచ్చాపాటి నాగేశ్వరరావు, శ్రీ ఇందుబారి సుబ్బారావుల పేర్లను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అధ్యక్షవర్గంగా ప్రతిపాదించగా సమావేశం యేకగ్రీవంగా ఆమోదించింది.

4 రోజులపాటు జరిగే ఈసమావేశంలో దేశ రాజకీయ పరిస్థితి, రాష్ట్ర రాజకీయ, ఆర్థికపరిస్థితులపై నివేదికలు, పార్టీ నిర్మాణ సమస్యలపై సమీక్ష ఎజెండాలో వున్నాయి. ఎజెండాను శ్రీ తమ్మారెడ్డి ప్రవేశ పెట్టారు.

దేశ రాజకీయ పరిస్థితిపై పార్టీ కేంద్ర గౌర్యవర్గ సభ్యులు డాక్టర్ రాజమహేంద్ర కాడ్ వివేదిక నిచ్చారు.

సమావేశం అంతకుముందు బాస్నాల బొగ్గుగని కార్మికుల ప్రమాదంవల్ల విచారం, ఆందోళన వ్యక్తం చేసింది.

ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్, సుందర సత్యనారాయణ, డి. పి సిన్హా, రాంబాబు, అడ్డాల సత్యనారాయణ, హౌస్సేన్ జహీర్ (శ్రమశక్తుల మృతికి బంగ్లాదేశ్‌లో అమెరికా సామ్రాజ్య వాదుల హత్యలవల్ల సంతాపం వెలిబుచ్చుతూ ఒక నిముషం మౌనం పాటించింది.

కార్మిక సంతాపసభ జరిగింది.

డాక్టర్ గంగాధర అధికారి అధ్యక్షతన జరిగిన సభలో అధ్యక్షులు శ్రీరాంగే, ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరావు, శ్రీయస్.కె. కృష్ణన్, శ్రీ మూపిళ్లగుప్తా, శ్రీ యం. పరమేశ్వరన్ ప్రసంగిస్తూ శ్రీ సిన్హా తో తమకు గల సంబంధాలను గుర్తుచేసుకొన్నారు.

ప్రధానితో శ్రీ శివాజీగణేశన్ భేటి

న్యూఢిల్లీ, జనవరి 2

నివిమానటులు శ్రీ శివాజీ గణేశన్ ప్రధాని శ్రీమతిగాంధిని నేడిక్కడ కలుసుకొని తమిళనాడులోని పరిస్థితులపై అర్ధగంట పాటు వివరించారు.

తమిళనాడు నిండికేట్ అధికార కాంగ్రెస్‌లో కలీనంకావటంవల్ల శ్రీ శివాజీగణేశన్ అనుకూలంగా వున్నారు.

శ్రీమతి గాంధితో జరిగిన చర్చలు నిర్మోహమాటకంగా వున్నాయని శ్రీగణేశన్ తెలియ జేశారు.

వడ్డీ వ్యాపారస్తులనుండి 150 మంది హరిజనులు రుణ విముక్తి

ఇండోరు, జనవరి 2

20 అంశాల కార్యక్రమం క్రింద జరిపేయబడిన రుణ విముక్తి చట్టం ఫలితంగా శ్రీహరి అనే వ్యక్తి ఎనిమిది సంవత్సరాల క్రితం వడ్డీ వ్యాపారస్తుని దగ్గర తాకట్టు పెట్టుకొన్న 4 వేల రూపాయలు విలువచేసే ఇల్లును తిరిగి పొందాడు.

అలాగే 20 సంవత్సరాలక్రితం వడ్డీ వ్యాపారస్తుల దగ్గర తాకట్టు పెట్టుకొన్న 5 వేల రూపాయల విలువచేసే నగలను మరో హరిజనుడు శ్రీ దెట్టార్ పొందాడు

వడ్డీ వ్యాపారస్తులనుండి 150 మంది హరిజనులను డిసెంబర్ నెలలో ఇండోరు కోర్టు రుణ విముక్తి చేసింది

హైదరాబాద్ మిల్ వద్ద వాచ్‌మన్ హత్య

రు. 62 వేల దొంగతనం

హైదరాబాదు, జనవరి 2

స్థానిక దాలాసగర్ పారిశ్రామికవాడలో తెల్లవారుఝామున ఫ్లోరీ మిల్ వద్ద వాచ్‌మన్ మణింపు ఉండింది. గుర్తుపెట్టకుండి రు 62 వేలు అంగళ్ళామువడిలోను అంత రార్థం ఎవరికీ అంచనాకట్టకుండా ఉంది

40 ఏళ్ళ వయస్సుగల ఒక వాచ్‌మన్ మచ్చినెట్టి హత్య చేయబడి ఉన్నాడు మరొక వాచ్‌మన్ ఇల్వంత్‌పై రసాయనాలు చల్లడంతో అతని ముఖం కాలిందని పోలీసులు చెప్పారు.

పోలీసు కుక్కలను రంగంలోకి తెచ్చారు. పోలీసు కమిషనర్ శ్రీ కె యస్ శ్రీనివాసన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభమయింది. డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీ అర్ డి దూపాల్ ఎన్. ఎస్ మూర్తి రావుతో ఆయన మిల్లు ప్రాంతాన్ని దర్శించారు.

ప్రధాని హైదరాబాద్ రాక

హైదరాబాదు, జనవరి 2

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి 8 గంటలకు ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు ప్రధాని వెంట అమె కుమారుడు సంజయ్ గాంధి వున్నారు.

విమానాశ్రయంలో శ్రీమతి గాంధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఆయన మంత్రివర్గ సభ్యులు, తదితరులు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం చెప్పిన వారిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, వై వి కృష్ణారావు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ కూడా వున్నారు.

ప్రధానమంత్రి నేడు రోజు రాత్రి ఇక్కడ గడపి రేపు ఉదయం కళాఖండ్రం వెడతారు.

విశాఖపట్నంలో ఇండియన్ యూత్ కాంగ్రెసుకు ప్రాంతీయోత్సవం చేస్తారు.

దేశంలో వివిధ ప్రాంతాలనుండి 2200 మంది శిక్షణార్థులు యిప్పటికే విశాఖపట్నం చేరుకున్నారు గతంలో వలెకాక ఈ మహాసభలో "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం" అన్న విషయంపై ప్రధానంగా తర్కాలు జరుపుతుంది.

'గ్రామీణ అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలన' అను అంశంపై అయిదు రోజులపాటు జరిగే ఈ మహాసభలో అనేక గోష్ఠులు, లెక్చర్లు వుంటాయి

ఇందన సంక్షోభం వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి అందులో పంబంధించిన అంశంపై కూడా తర్కాలు జరుగుతాయి.

1976 ఆర్థిక పరిస్థితిపై పెట్టుబడిదారీ దేశాల నిరాశ

న్యూయార్క్, జనవరి 2

1976 ఆర్థిక పరిస్థితిపై 11 దేశాలలో సమాన ప్రజాభిప్రాయాన్ని సేకరించగా ఒక్క ఇటాలియులు మినహా మిగిలిన దేశాల ప్రజలందరూ నిరాశ జనక దృక్పథాన్ని వ్యక్తం చేశారు

అమెరికా, జపాన్ తదితర ఏడు పారిశ్రామిక పెట్టుబడి దేశాలలోను ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ ఏడు వర్తమాన దేశాలలోను ప్రజలను ఆర్థిక పరిస్థితి పై అమెరికా సమాన ప్రజాభిప్రాయ సేకరణ సంస్థ గ్యాలప్ అభిప్రాయాలను సేకరించింది.

జపాన్‌లో 45 శాతంమంది 1976 లో ఆర్థిక పరిస్థితి బాగా వుంటుందని భావించగా 38 శాతం మంది ఆర్థిక పరిస్థితులు అంతయితే పేర్కొన్నారు 10 శాతం మంది ఎటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేయలేదు

జర్మనీలో 45 శాతం మంది 1976 లో ఆర్థిక పరిస్థితి బాగా వుంటుందని భావించగా 38 శాతం మంది ఆర్థిక పరిస్థితులు అంతయితే పేర్కొన్నారు 10 శాతం మంది ఎటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేయలేదు

ఫ్రాన్స్‌లో 41 శాతం మంది మాత్రం సంవత్సరం మధ్యలోపల పరిస్థితులు బాగుపడతాయని చెప్పగా 40 శాతం మంది ఆశాజనక దృక్పథాన్ని వ్యక్తంచేశారు ఎనిమిది శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వెలువరచలేదు

ఇటలీలో 46 శాతం మంది నిరాశజనక దృక్పథాన్ని 46 శాతం మంది ఆశాజనక దృక్పథాన్ని వ్యక్తంచేశారు 8 శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు

బ్రిటన్‌లో 46 శాతం మంది నిరాశజనక దృక్పథాన్ని 46 శాతం మంది ఆశాజనక దృక్పథాన్ని వ్యక్తంచేశారు 8 శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు

అమెరికాలో 1976 ఎటువంటి పరిస్థితి ఉంటుందో ఆర్థిక నిపుణులు సంప్రదింపులు జరుగుతున్నారని ఆ పత్రిక తెలిపింది.

ఇటలీలో నిరాశ మరింత పెరిగిపోతుందని 7 శాతం మంది భావిస్తున్నారు. 1976 లో పరిస్థితి మెరుగుగా వుంటుందని 7 శాతం మంది అమెరికన్లు భావిస్తున్నారు. ఏడాది ఒక అభిప్రాయాన్ని ప్రకటించేందుకు 7 శాతం మంది నిరాకరించారు

పెట్టుబడిదారీ దేశాల్లో అందరికన్న బ్రిటన్ ప్రజలు అత్యంత నిరాశాజనక స్థితిని వ్యక్తం చేశారు 78 శాతం మంది మరో యిబ్బందుల సంవత్సరం గడవవలసివస్తుందని తెలిపారు.

జపాన్‌లోనూ 37 శాతంమంది నిరాశ పైభాగ కేవలం 11 శాతంమంది ఆశాజనకపైభాగాన్ని వ్యక్తంచేయగా 52 శాతం మంది ఏ పైభాగాన్ని వ్యక్తం చేయలేదు

1974 సంవత్సరం ఆర్థికం మెరుగుపడే దినాలుగుంటుందని అప్పుడే ఆర్థిక నిపుణులు వాహించగా అందుకు భిన్నంగా జరిగింది

గ్యాలప్ పోల్ అన్నదే ప్రజలు 1974 సంవత్సరం మాత్రం మెరుగుగా వుండదని చెప్పారు.

పరిశీలిస్తున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ

న్యూయార్క్, జనవరి 2

1976 సంవత్సరం రాకతో అమెరికా ప్రజలను హడలిస్తున్న సమస్యల్లో ఆ దేశం ఆర్థిక వ్యవస్థ ప్రధానమైనది.

ఇటీవల జరిపిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

సర్వే జరపబడిన మొత్తం 1475 మందిలో 81 శాతం మంది ఆర్థిక సమస్యే పెద్ద సమస్య అన్నారు.

31 శాతం మంది నిరుద్యోగం, ఇబ్బందులు పెద్ద సమస్యలుగా ఎదుర్కొంటామని తెలిపారు

బారత్‌కు సిరియా, ఇరాక్‌ల సంఘీభావం

న్యూఢిల్లీ, జనవరి 2

ప్రధానమైన అంతర్జాతీయ రాజకీయ ఆర్థిక సమస్యలపై భారత-సిరియాల అభిప్రాయాలకు సన్నిహిత సారూప్యత ఉందని సిరియాలో అంబ్ సోషలిస్టు పార్టీ విదేశీ సంబంధాల అధిపతి పాలాడ్ సాయిగ్ నేడిక్కడ అన్నారు.

విదేశాంగ మంత్రి శ్రీ చవన్‌ను కలుసుకున్న తర్వాత ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ రెండు దేశాల సంబంధాలు మరింత ఎక్కువయ్యాయన్నారు

చండీఘర్ వద్ద జరిగిన ఎ. ఐ. సి. సి సభలకు అయన హాజరయ్యారు కాంగ్రెస్ ప్రజా బలంపై తమకు సమ్మకం కుదిరిందన్నారు

ఇరాక్ బాత్ సోషలిస్టుపార్టి సహాయ ప్రధాన కార్యదర్శి మిత్ లెఖ్ అయ్యాసాలు కూడా చేతు చవాన్‌తో చర్చించారు. పాలస్తీనా సమస్యపై ప్రధానంగా వారి చర్చ జరిగింది.

వర్తమాన దేశాలపై విపక్షతను వ్యతిరేకంగా పోరాడేందుకు అలీన దేశాల మధ్య సహకారం మరింత విస్తరించాలని వారిద్దరూ భావించారు, రెండు దేశాల సంబంధాలు అద్భుతంగా ఉన్నాయని అయ్యాసాలు అన్నారు ఆర్థిక రంగంలో భారత్ సాధించిన గొప్ప పురోగతి చూసి ముగ్ధుడినయానన్నారు. ప్రధాని శ్రీమతి గాంధీ నాయకత్వంలో దేశం మరింత సుస్థిరమయిందన్నారు.

రేవుల నిర్వహణలో గణనీయమైన అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 2

భారత దేశంలోని ప్రధాన రేవుల్లో గత సంవత్సరంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది.

విశాలాంధ్ర

1976 జనవరి 3 శనివారం

కాంగ్రెస్ మహాసభ నిర్ణయాలు

భారతదేశంలో ప్రజాతంత్ర వ్యవస్థను కూలద్రోయడానికి విదేశీ శక్తులు, ఆంతరంగికంగాఉన్న మితవాద ఫాసిస్టు శక్తులు కుమ్మక్కైన విషయాన్ని కాంగ్రెస్ నాయకత్వం ఇదివరకెన్నడూ చేయనంత విస్పష్టంగా బాహాటంగా "కామగటమారు నగర్"లో జరిగిన అఖిలభారత కాంగ్రెసు 75వ మహాసభల సందర్భంలో బహిర్గతం చేశారు.

ఇదివరకు "కొన్ని విదేశాలు" అని మాత్రమే పేర్కొంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఈ సారి నిర్మొహమాటంగా ఈ దేశాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మున్నగు పశ్చిమ దేశాలేనని పేరుపెట్టిమరీ వెల్లడించారు అంతేకాదు-ఈసామ్రాజ్యవాద దేశాలు వర్తమానదేశాల ప్రభుత్వాలను వరుసగాఁ కేపద్ధతిని "అస్థిరీకరణ" పేరుతో ఎలాకూల్చివేసిందీ శ్రీమతిగాంధీపేర్కొని అందుకు రుజువులు కావాలంటే అమెరికా సెనేట్ చర్చలు, అమెరికా పత్రికలలో వార్తలే చాలునని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు

భారతదేశంలో విదేశీ ఏజంట్లు ఏ ఏ రూపాలలో ఉంటున్నదీ చెప్పి, చివరకు పాత్రికేయుల వేషాల్లో కూడా వీరు చెలామణి అవుతున్న విషయాన్ని ప్రధాని బైటపెట్టారు.

మహాసభ ఆమోదించిన జాతీయ,అంతర్జాతీయ, రాజకీయ తీర్మానాలలోను, ఈ తీర్మానాలపై జరిగిన చర్చలలోను భారతదేశం అవలంబించుతూ వచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరి, సోషలిస్టు, అలీన దేశాలపట్ల సన్నిహిత వైఖరి విస్పష్టంగా ప్రకటించబడినాయి. డిగోగార్షియాలో అమెరికా సామ్రాజ్యవాదుల యుద్ధ స్థావరంపట్ల, బంగ్లాదేశ్ పరిణామాలపట్ల మహాసభ తీవ్రాందోళనను వెలిబుచ్చింది. వియత్నామ్ ప్రజల విజయానికి హర్షాన్ని, వలస విముక్తి పోరాటాలపట్ల సంఘీభావాన్ని మహాసభ ప్రకటించింది.

బైటనుండి, లోపలినుండి విచ్ఛిన్నకరశక్తుల ప్రమాదం ఇంకా తొలిగిపోలేదని, అందుచేత అత్యావసర పరిస్థితిని ఎత్తివేసే పరిస్థితి లేదనీ మహాసభ నిర్ధారణ చేసింది. అందుచేతనే ఈ మార్చిలో జరుగవలసిన పార్లమెంటు ఎన్నికలను వాయిదా వేయాలనీ, లోక్‌సభ కాలపరిమితిని మరొక ఏడాది పొడిగించాలనీ మహాసభ సూచించింది

విప్లవ ప్రతీఘాత, ప్రజాతంత్ర వ్యతిరేక శక్తుల కుట్రపట్ల దేశం అప్రమత్తంగా ఉండాలని మహాసభ చేసిన హెచ్చరికను దేశభక్తులైన వారందరూ హర్షించుతారు భారతదేశంలో చిల్లి కుట్టనలు, బంగ్లా పరిణామాలూ సృష్టించాలనే వారి దుష్ట చక్రాలను భారత ప్రజలు తిప్పికొడతారని మహాసభ వేదికనుండి ప్రధానమంత్రి ఆత్మ విశ్వాసంతో చేసిన ప్రకటన భారతీయులందరికీ ఎంతో ఉత్తేజం కల్గించుతుందనడంలో అతిశయోక్తి లేదు

అయితే, సామ్రాజ్యవాద, మితవాద, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ఇంత ఖచ్చితమైన వైఖరిని తీసుకొన్న కాంగ్రెస్, ఈ ప్రతీపశక్తుల ఆర్థిక పునాదులను కూల్చివేయడానికి అవలంబించవలసిన నిర్దిష్ట కార్యక్రమాన్ని ఈ మహాసభలో సైతం రూపొందించలేక పోవడం శోచనీయం.

మహాసభ ఆమోదించిన ఆర్థిక తీర్మానంలో భూసంస్కరణలు అత్యావసరమని పునరుద్ఘాటించడం తప్పితే, 1976 జూన్ 30 నాటికి గరిష్ట పరిమితి అమలు,మిగులు భూముల పంపకం సాధించుతామని లోగడ యిచ్చిన హామీని అమలుజరుపడానికి, అందుకై గ్రామీణ పేద ప్రజానీకాన్ని సమీకరించడానికి తగు కార్యాచరణను ప్రకటించలేదు.

ప్రభుత్వ యంత్రాంగంమీదనే భూ సంస్కరణల అమలుకు ఆధారపడటం తగదని ఒక వైపు అంటూనే, తిరిగి అందుకే సంసిద్ధం కావడం జరిగింది. ఆర్థిక కార్యక్రమం అమలుకు బలమైన ప్రజా ఉద్యమం అవసరమంటూనే, ప్రజా ప్రాతినిధ్య కమిటీలు ఏర్పరచే దృష్టి ఎంతమాత్రం ప్రదర్శించలేదు.

అదే విధంగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ప్రధానాంశమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టే పూనిక ఆర్థిక తీర్మానంలో ఉన్నట్లు కనపడదు. గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు ఈ అత్యావసర పరిస్థితి సమయంలో అనేక రాయితీలు యివ్వడం, ప్రజలపై సుమారు 1000 కోట్లు పన్నుల భారాన్ని పెంచడం జరిగింది పైపెచ్చు "సామాజికంగా చైతన్యవంతమైన ప్రైవేటు రంగానికి ప్రయోజనకరమైన పాత్రను గుర్తిస్తున్నామంటూ" కాల దోషంపట్టిన మిశ్రమ ఆర్థిక విధానాన్నే కొనసాగించే ధోరణిని ప్రదర్శించారు పరిశమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం యివ్వాలని అంటూనే,వారుఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న "బోనస్"ను తగ్గించే చర్యను కొనసాగించడానికి ఉద్యుక్తులైనారు.

నేడు దేశానికి బైటనుండి, లోపలినుండి ఏర్పడిన విపత్తును తొలగించడానికి 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుజరపడానికి దేశభక్తులందరినీ సమైక్యపరచి ప్రజాతంత్ర అభ్యుదయ శక్తుల, సమైక్య కార్యాచరణను రూపొందించవలసిన అవసరం ఉంది అట్టి విశాల ప్రజాతంత్ర ఐక్యత కాంగ్రెస్ వెలుపల, లోపల ఉన్న ప్రజాతంత్ర అభివృద్ధికర శక్తులు సమైక్యం అయినప్పుడే సాధ్యమవుతుంది కాంగ్రెస్ లోపల, వెలుపల ఈ నాటికీ బలంగావున్న అభివృద్ధి నిరోధకశక్తుల ఆట కట్టించడానికి. దేశానికి ఏర్పడిన ముప్పును శాశ్వతంగా తొలగించడానికి, దేశంలో మౌలిక ఆర్థిక, సామాజిక మార్పులు సాధించడానికి అట్టి ఐక్యత ఒక్కటే హామీ.

సమాజ సమగ్రాభివృద్ధికై స్త్రీ, పురుషులకు సమానహోదా

ఏలూరు లైన్స్ సభలో శ్రీమతి సరళాదేవి ఉద్ఘాటన

ఏలూరు, జనవరి 2

మానవ సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే మహిళలకు సామాజిక ఆర్థికరంగాలలో సాంకేతికంగా వున్న మహిళ శక్తి ప్రతిభ నశింపరాదు సద్వినియోగం కావాలి. పోషణను దేశాలు అటువంటి అవకాశం మహిళలకు కల్పించాయి అన్ని రంగాలలో సమానారు పురుషులతో పాటు సమాన హక్కులను అనుభవిస్తూ సమాజ సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నారని ప్రదేశ్ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి జి సరళాదేవి ఇక్కడ లైన్స్‌క్లబ్‌వారు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

1975 అంతర్జాతీయ మహిళాసంవత్సరం దృష్ట్యా ఏలూరు లైన్స్ క్లబ్ శ్రీమతి సరళాదేవిని ఆహ్వానించి పోషణను దేశాల్లో మహిళలను గూర్చి ముఖ్య అతిథిగా ప్రసంగింపమన్నారు

లైన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథికి సభ్యులకు, అహూతులకు స్వాగతం పలికారు

డాక్టరి వి పద్మావతిరావు ముఖ్య అతిథిని సభకు పరిచయం చేస్తూ, మహిళా లోకానికి అమె నిర్విరామంగా చేసే కృషిని తెలియచేశారు

శ్రీమతి సరళాదేవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 1975 సంవత్సరాన్ని మహిళా సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందంటే అది యాదృచ్ఛికం కాదు. వరంకాదు. బహూకరణ కాదు, మానవ సమాజంలో శ్రీ నిర్వహించిన ప్రముఖ పాత్రను గుర్తు చేస్తూ ఈరెండువారికి కల్పించబడిన అసమాన హోదాకు వ్యక్తీకరణమని చెప్పదలచానన్నారు

పోషణను దేశాలలో స్త్రీ, పురుషులు సమానహక్కులు, సమానసౌకర్యాలు అనుభవిస్తూ రెపటిగూర్చి ఆదుర్దా, ఆందోళన పడకుండా జీవితం గడుపుతున్నారు.

అభివృద్ధిచెందిన దేశాల్లోను వర్తమాన దేశాల్లోను, అస్వతంత్ర దేశాల్లోను మహిళలకు సామాజిక ఉత్పత్తిలో లింగస్వామ్యం లేదని, నిరక్షరాస్యత మెండని, పట్టణాలలోనే తమ అమూల్య కాలాన్ని వెచ్చించి,సామాజిక అభివృద్ధికి తోడ్పడటం లేదన్నారు. ఈ దేశాల్లో మహిళలపట్ల వివక్ష పాటిస్తూ, పెట్టుబడిదారీవ్యవస్థలో సంస్థలు సమానసమయానికి పనికి సమానమైన వేతనాలు యివ్వడంలేదనీ, క్రమకు అతి తక్కువ మూల్యం యిస్తున్నారని చెప్పారు. పురుషుని వేతనంలో సగమే స్త్రీకి చెల్లిస్తున్నారు

అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇజిప్టు, జపానులు, మహిళలకు తక్కువ వేతనాలియ్యటం వందల కోట్ల మేరకు లాభం పొందుతున్నాయి ఇటువంటి దోపిడిని, వివక్షను పోషణ దేశాలు సహజధర్మచేయాలన్నారు

లైన్స్ అధ్యక్షుడు శ్రీ సీతారామారావు సమావేశంలో కార్యక్రమంముగిసింది.

కడపజిల్లా మహిళా సంఘ ఆర్గనైజింగ్ కమిటి

కడప, జనవరి 1

కడపజిల్లా కమ్యూనిస్టుపమితి కార్యాలయం హోమిమిన్ భవన్‌లో మహిళా సంఘ సమావేశం 400 మందితో జరిగింది. సమావేశానికి శ్రీమతి యస్. కాంతమ్మ అధ్యక్షత వహించారు.

రాష్ట్రమహిళాసమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీమతి గుజ్జల సరళాదేవి సమావేశంలో పసంగిస్తూ మహిళా సమస్యలను, మహిళా సంఘ నిర్మాణ అవశ్యకతను వివరించారు

సమావేశంలో శ్రీయుతులు పద్మాకిన్, వెంకట్రామరెడ్డి, పుల్లారెడ్డి పందేలు యిచ్చారు

జిల్లాలో వెయ్యిమందిని మహిళా సంఘ సభ్యులుగా చేర్చింపాలని సమావేశం నిర్ణయం తీసుకుంది. శ్రీమతి అనసూయమ్మ కన్వీనర్‌గా మరో 8 మంది సభ్యులతో జిల్లా ఆర్గనైజింగ్ కమిటీని సమావేశం ఎన్నుకుంది. (వి. వి)

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల విజయం

శ్రీశైలం జనవరి 2

శ్రీశైలం ప్రాజెక్టులో ఎనిచేయు పేషంటి కార్మికుల చేతనాల పెంపులలో విజయం సాధించారు.

ఎంప్లాయీస్ మజ్దూర్ యూనియన్ (ఎపిటియుసి) ఆధ్వర్యాన కంట్రాక్టర్లతో జరిగిన చర్చలందు మూలకంగా వేతనాల పెంపుదల జరిగింది

రోజువారీ పేషన్‌కు రు 11 నుండి 12, జనరల్‌కి రు.8నుండి10, తోడింపు కార్మికులకు రు 8 నుండి10, స్కాలరీకు రు 3 50 నుండి4 25, పారకార్మికులకిరు 3 35నుండి 4 25 కీపింగ్ కార్మికులకి రు 3 35 నుండి 4 85, గండి అట్టి బైక్కు రు. 5 నుండి 6 25, మోటార్ క్యారియర్‌కు రు. 6 00 నుండి రు. 8 25 పెంపుదల జరిగింది

యూనియన్ నాయకులు శ్రీ డి. వి ఎస్ ఎన్ రాజు, శ్రీ వి ముత్యాలరి, ప్రభృతులు కార్మికుల తరపున, శ్రీ వాగేశ్వరరావు, శ్రీ మోహన్‌రావు కంట్రాక్టర్ల తరపున సంప్రదింపుల్లో పాల్గొన్నారు.

కార్మిక నాయకులు సాధించిన ఈ విజయానికి కార్మికులు చాలా ఉత్సాహపడిరాం పనికి ఎట్టి అటంకంలేకుండా క్రమించి పని చేయాలని తీర్మానించారు.

రాష్ట్ర మండుల సలహా కమిటీ

శ్రీ మాథూర్ వివరణ

హైదరాబాదు, జనవరి 2

వినిమయదారులకు ఉన్నత ప్రమాణంగల మందులు సక్రమ ధరలకు లభ్యమయ్యేట్లు చూచేందుకు, వృత్తికి సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించేందుకు మందులకంట్రోలర్‌తో సలహా కమిటిని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరనట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ శ్రీ యస్. యన్. మాథూర్ ఇక్కడి తెలియ చేశారు.

ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్, డ్రగ్గిస్టు అసోసియేషన్ 8 వ వార్షిక మహాసభను మొన్న ఉదయం ప్రారంభిస్తూ అయన పైవిధంగా అన్నారు అలోపతి మందులకు సంబంధించి ఐ.ఆర్.యం పి.లకు మెడికల్ సిపిలు జారీ చేయాల్సిన అవసరంపై దృష్టి సారించవలసిందిగా ప్రభుత్వం అదికారులు జారీ చేసినదని అయన చెప్పారు.

రిజిష్టర్ డీలర్లు అందరూ కేంద్రప్రభుత్వోద్యోగులకు చెల్లింపు బిలులు జారీ చేయవచ్చునని తెలుపుతూ బోగస్ రసీదులు యివ్వవద్దని అయన హెచ్చరించారు.

కషాయాలు,తక్కువ ప్రమాణంగల మందుల అమ్మకం, ఆస్పత్రుల నుండి, వైద్యులవద్ద నుండి సమూనా మందులను కొనుగోలు చేయటం వంటి అవకతవక పర్యవసాలను అరికడితే డీలర్లపై ఎటువంటి పర్యవసాలు తీసుకోబడవని అయన చెప్పారు.

డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ శ్రీ గోపాల కృష్ణమూర్తి ప్రసంగిస్తూ, రాత్రి వేళల్లో మందుల అమ్మకాలను నిర్వహించవలసిందిగా సూపర్‌బజార్లను కోరడం జరిగిందని తెలిపారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జగదీశ్ ప్రసాద్ గుప్తా ప్రసంగిస్తూ, నిర్వహణ వ్యయం పెరిగిన దృష్ట్యా లాభాన్ని ప్రస్తుతమున్న 10 శాతం నుండి పెంపు చేయవలసిందిగా కోరారు.

పోలీసులపై అక్రమ రవాణాదారుల దాడి

హైదరాబాద్, జనవరి 2

బియ్యం దొంగరవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్ళుతున్న ఇద్దరు పోలీసులపై కొంతమంది దుండగులు పొంచివుండి దాడిచేసి అరెస్టు కాబడినవారితో సహా తప్పించుకు పోయారు.

డిసెంబర్ 30 న విజయవాడలో జిల్లా మండోసి గ్రామ ప్రాంతం రెండు ఒంటెలపై బియ్యాన్ని దొంగరవాణా చేస్తున్న సందర్భంగా పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. సాయంత్రం అరెస్టుకాబడిన ఇద్దరిని దగ్గరలో గల పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్ళుతున్న సందర్భంగా మార్గంమధ్యలో పొదల్లో కాపుకు కూర్చున్న 12 మంది దుండగులు పైపర్యంకు పాల్పడ్డారు.

ఆత్మరక్షణకై పోలీసులు కాల్పులు జరిపారు. ఎవరూగాయపడలేదని అరెస్టుకాబడిన వారితో సహా అందరూ తప్పించుకు పారిపోయారని పోలీసు ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

జాతీయ సాయిలో జనతా సంఘటన

బి. యల్. డి అధ్యక్షుని సూచన

బరోడా, జనవరి 1

లోక్‌సభ ఎన్నికలకు ముందుగా జాతీయ స్థాయిలో జనతా సంఘటనను ఏర్పాటు చేయాలని భారతీయ లోక్‌దళ్ చైర్మన్ చౌధరి అబ్దుల్ రహమాన్ నేడు కోరారు.

గత మంగళవారం గాంధీనగర్‌లో జరిగిన ప్రతిపక్ష పార్టీల పార్లమెంట్ సభ్యుల సమావేశానికి అయన హాజరయ్యారు బోమ్మాయి వారంతాలు పార్లమెంటరీ సమావేశం ప్రారంభమయ్యే లోపుగా జనతా సంఘటన బ్లాక్‌ను ఏర్పరచాలని ఈ సమావేశం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

ఒక జాతీయ పార్టీ ఏర్పాటుకు పై నిర్ణయం మొదటి చర్య అని శ్రీ రహమాన్ అన్నారు.

భారతదేశంలో రెండు పార్టీల ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టటమే తమ లక్ష్యమని అయన ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రాజ్యాంగ మౌలిక వ్యవస్థలో మార్పులకు తాను వ్యతిరేకమని అయితే అవి హక్కుల రక్షణ వంటి ఏ క్లాజైనా సవరించవచ్చునని అయనన్నారు.

తిప్పర్తి వద్ద అధునిక రైస్ మిల్లు

నల్గొండ, జనవరి 2

నల్గొండ పంచాయతి సమితిలోని తిప్పర్తి గ్రామంవద్ద రామకృష్ణ అధునిక రైస్ మిలుకు నల్గొండ స్టేట్‌బ్యాంక్ అప్ హైదరాబాదు మేనేజరు శ్రీ జిలాని గత ఆదివారం ప్రారంభోత్సవం చేశారు.

రు. 3 లక్షలతో ఏర్పాటు చేసిన యీ మిల్లు గంటకు రెండు టన్నుల బియ్యాన్ని అడాటలాగు తుంది.

స్వయం ఉపాధి కల్పన క్రింద యీ మిల్లుకుస్టేట్‌బ్యాంక్ ఋణసహాయంచేసింది

పంచవర్ష ప్రణాళికలో మరో రెండు పథకాలు

బలహీనవర్గాల తోడ్పాటుకై

న్యూఢిల్లీ, జనవరి 2

చిన్న, మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కార్మికులకు సహాయం చేసేందుకై జనవరి ముప్పయిదవ ప్రణాళికలో రు. 70 కోట్ల పెట్టుబడితో రెండు పథకాలు చేర్పబడ్డాయి

కృత్రిమ సంవర్కంద్వారా పశుసంపద అభివృద్ధికి కోళ్ళు, ఎండులు, గొర్రెల పెంపకానికి దన సహాయం చెయ్యడానికి ఆ పథకాలు ఉద్దేశించబడినట్లు అధికార ఎత్తకా ప్రకటనలో తెలియజేయబడింది పై కార్యక్రమం క్రింద వర్తమాన సంవత్సరంలో రు 60 లక్షలు విడుదల చెయ్యబడతాయి.

అవు దూడల పెంపకానికి కేంద్రం రూపొందించిన పథకంలో రు 30 కోట్లు కేటాయించగా కోళ్ళు, ఎండులు, గొర్రెల పెంపకానికి రు 40 కోట్లు కేటాయించబడింది

కృత్రిమ పద్ధతుల ద్వారా పుట్టిన అవు దూడల పెంపక కార్యక్రమానికి 28 జిల్లాలలోను కోళ్ళ పెంపకానికి 18 జిల్లాలలోను, ఎండుల పెంపకానికి 21 జిల్లాలలోను,గొర్రెల పెంపకానికి 10 జిల్లాలలోను పై పథకం క్రింద నిధి యివ్వబడుతుంది మధ్యప్రదేశ్, హర్యానా, మేఘాలయ, త్రిపుర, నాగాలాండు కర్ణాటక, మణిపూరిలలో పై 72 జిల్లాలు ఎంపిక చేయబడ్డాయి

ప్రపంచ బ్యాంకు సహాయంతో అరు రాష్ట్రాలలో అమలుజరిపే సమగ్ర పశు సంవర్ధక, వాడి పరిశ్రమ కేంద్రాలు కాకుండా, పైన తెలిపిన ప్రాజెక్టులను అదనంగా చేపడతారు.

విద్యుదుత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 1

దేశంలో విద్యుదుత్పత్తి రోజుకు 7407 లక్షల యూనిట్లు వున్నత స్థాయినందుకుంది

అయితే, గత డిసెంబరు 12 న 2410 లక్షల యూనిట్లు అవసరమని అంచనా వేయబడింది

ఈ నిర్వహణను క్రమబద్ధం చేయడం జరుగుతోందని సంవత్సరాంతపు అధికార సమీక్షలో నేడు తెలుపబడింది

బొగ్గుకు సంబంధించి, గత డిసెంబరులో 86 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తివల్ల గత ఏడాది 12 మాసాల్లో 863 లక్షల టన్నులకు చేరుకుంది.

అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 120 లక్షల టన్నులు ఎక్కువ.

తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రాలలో నూట విద్యుదుత్పత్తి రోజుకు వరుసగా 170, 180, 170 లక్షల యూనిట్లకు చేరుకుంది.

దేశంలోని థర్మల్ యూనిట్లు గతఎప్రిల్ నుండి డిసెంబరు వరకు 9 నుండి 10 శాతం విద్యుదుత్పత్తిని ఎక్కువ చేశాయి.

తత్పలితంగా, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్న ఉత్తర ప్రదేశ్, తమిళనాడులలో విద్యుత్ సరఫరా కొంత మెరుగుపడింది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వినియోగంపై ఆంక్షలు ఎటువంటి నిర్బంధాలు లేవు

పంచాయతి సమితి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

మంగళగిరి, జనవరి 1

మంగళగిరి పంచాయతి సమితి 4 వ తరగతి ఉద్యోగుల సమావేశం శ్రీ జి. పకీరారెడ్డి (బి. డి. వో) అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గుంటూరుజిల్లా పంచాయతీరాజ్ క్లాస్ థోర్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ టి. గణేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు శ్రీ భగవంతరావు, శ్రీ పి. హనిమరెడ్డి ఉపన్యసించిన అనంతరం అధ్యక్షులుగా శ్రీ పి. కార్యదర్శిగా శ్రీ పి నరసింహారావు, కోశాధికారిగా శ్రీ కె. కోటేశ్వరరావులు మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీకాళహస్తిలోని సూపర్‌బజారుకు కమిటీ నియామకం

శ్రీకాళహస్తి జనవరి 1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ టి లక్ష్మారెడ్డి శ్రీ కాళహస్తిలోని సూపర్‌బజారుకు ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీకి అధ్యక్షులుగా స్థానిక శాసన సభ్యులు శ్రీ అల్లూరు దశరథరామిరెడ్డిని ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. శ్రీ రామమూర్తిని మరో 10మందినికమిటీ సభ్యులుగానియమించారు. దీనికి సహకారసంఘాలసబ్ రిజిస్ట్రారు మేనేజింగ్ డైరెక్టరీగా వ్యవహరిస్తారు.

యూనియన్ బ్యాంకుచే రు. 18 కోట్ల వ్యవసాయ రుణాలు

రీజినల్ మేనేజర్ శ్రీ సత్యనారాయణ వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు జనవరి 2

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయక రుణాలుగా 18 కోట్ల రూపాయలు యిచ్చినట్లు యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజరు శ్రీ జి సత్యనారాయణరావు ఇటీవలఇక్కడ పత్రికల వారికి తెలియజేశారు

రాష్ట్రంలో తమ బ్యాంకు శాఖలు మొత్తం 82 కలవని, ఈ బ్యాంకులలో వివిధ రకాల రుణాల క్రింద 37 కోట్ల రూపాయలను అడ్వాన్సుగా యిచ్చామని అయన తెలిపారు.

ఎకరాంజిలాలో మొత్తం తమ బ్యాంకి శాఖలు నాలుగు కలవని, జిల్లా కేంద్రమైన ఒంగోలులోని యూనియన్ బ్యాంకులో వ్యవసాయ రుణాలు 3006 మందికి 121 లక్షల రూపాయలు యిచ్చినట్లు ఇందులో రెండున్నర ఎకరాలలోపు నున్నకౌలు రైతాంగానికి తక్కువ వడ్డీ రేటుతో సలగు లక్షల 69 వేల రూపాయలు ఇచ్చామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సమావేశంలో డెవలప్‌మెంట్ మేనేజర్ శ్రీ యం. రవీంద్రనాథ్, స్థానిక ఏజంటు శ్రీ కె వీరయ్య, శ్రీ కె. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం

ఒంగోలు డిపో ఆర్ టి సి. ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం మొన్న యూనియన్ ఆఫీసు ఆవరణలో శ్రీ కరవది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

సభలో బ్రాంచి కార్యదర్శి శ్రీ మదన్ మోహన్ విజయవాడలో జరిగిన రీజినల్ కౌన్సిల్ నిర్ణయాలను వివరించారు.

శ్రీ కరవది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా నిలబడాలని, యితర యూనియన్‌వారు చేయు మోసపూరిత మాటలలో పడవద్దని కోరారు.

ఈ నిర్వహణను క్రమబద్ధం చేయడం జరుగుతోందని సంవత్సరాంతపు అధికార సమీక్షలో నేడు తెలుపబడింది

బొగ్గుకు సంబంధించి, గత డిసెంబరులో 86 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తివల్ల గత ఏడాది 12 మాసాల్లో 863 లక్షల టన్నులకు చేరుకుంది.

అంతకు ముందు సంవత్సరం కంటే ఇది 120 లక్షల టన్నులు ఎక్కువ.

తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రాలలో నూట విద్యుదుత్పత్తి రోజుకు వరుసగా 170, 180, 170 లక్షల యూనిట్లకు చేరుకుంది.

దేశంలోని థర్మల్ యూనిట్లు గతఎప్రిల్ నుండి డిసెంబరు వరకు 9 నుండి 10 శాతం విద్యుదుత్పత్తిని ఎక్కువ చేశాయి.

తత్పలితంగా, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్న ఉత్తర ప్రదేశ్, తమిళనాడులలో విద్యుత్ సరఫరా కొంత మెరుగుపడింది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వినియోగంపై ఆంక్షలు ఎటువంటి నిర్బంధాలు లేవు

నెల్లూరు జిలాలో 10 వేల హెక్టార్లలో జీడిపప్పు తోటలు

రాపూరు, జనవరి 1

నెల్లూరు జిల్లాలో 10 వేల హెక్టార్లలో జీడిమామిడి తోటలను పెంచే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవని నెల్లూరుజిల్లా అటవీశాఖ అధికారి శ్రీ పి. వేణుగోపాల్ నేడిక్కడ చెప్పారు.

విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించే జీడిపప్పు తోటల విస్తరణ కార్యక్రమం క్రింద 50 శాతం ఆర్థిక సాయం కేంద్రం నుండి లభ్యమవుతుందని అయన చెప్పారు

అనావృష్టికి గురైన ప్రాంతాలను నష్టాయ కార్యక్రమంక్రింద లభ్యమైన కోటి రూపాయల ఆర్థిక సాయంతో కూడా జిల్లాలో జీడిపప్పు తోటలు వేయనున్నట్లు అయన తెలిపారు.

హరిజనులపై భూస్వాముల దాడి

చంద్రగిరి తాలూకా గ్రామంలో

చంద్రగిరి, జనవరి 2

చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకా కల్లూరు గ్రామ హరిజనులు ఇటీవల సక్కలవంక పోరంబోకు భూములు దున్నుకొనుచుండగా స్థానిక భూస్వాములు అగ్నామతైమొదలి, ముత్తప్పామొదలి, సుబ్రహ్మణ్యంమొదలి, మునిరత్నంమొదలి దాడిచేసి వారిని కొట్టి పొలం నుండి తరిమివేశారు. చెన్నయ్య అనే హరిజన కార్మికునికి తలమీద తీవ్రమైన గాయం తగిలింది. పోలీసులు చెన్నయ్యను తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో చేర్చారు. రేణిగుంట పోలీసు అధికారులు భూములను అరెస్టు చేసి కేసు దర్యాప్తు జరుపుతున్నారు. (వి. వి.)

పాలకొల్లులో నిఘా శాఖ అధికార్ల దాడులు

పాలకొల్లు, జనవరి 2

పాలకొల్లులోని రామా సైకిల్ వారు, ప్రీ ఇండియా ఎంపైర్స్ కంపెనీలలో సైకిల్ పైర్లు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతుండగా నిఘాశాఖ అధికారులు పట్టుకొని కేసులు పెట్టారు.

మరొక డీలరుపై కూడా అమ్మోనియా యియా ఎరువును అదికధర కమ్ముతుండగా నిఘాశాఖ అధికారులు కేసు పెట్టారు.

బిల్లు తక్కువధ్రాసి డబ్బులు ఎక్కువగా తీసుకొని ఎరువులు అమ్మడం ఈ ప్రాంతంలో వ్యాపారులు దోచుకుంటున్నారు. అదేమని అడిగితే అసలు పనుకు లేని వ్యాపారులు కసిపికొడుతున్నారు.

రు.15 వేలు పార్టీ నిధికి నిర్ణయం

చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు సమితిచే

చిత్తూరు, జనవరి 2

ఇటీవల సమావేశమైన చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు సమితి పిబ్రవరిలోగా రు. 15 వేలు పార్టీ నిధి వసూలు చేయడానికి నిర్ణయించింది.

గతనెల 29 30 తేదీలలో తిరుపతి కొత్త సత్రంలో శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డి అధ్యక్షతన సమితి సమావేశం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనాథరి నాగభూషణరావు ప్రసంగిస్తూ పొంచి కూచున్న అభివృద్ధి విరోధకశక్తుల దాన్ని వివరించి కమ్యూనిస్టువ్యతిరేక తరం కార్మికవర్గ హక్కులు సాధనకు పోరాడాలని విజ్ఞప్తిచేశారు.

పార్టీ నిధి వసూళ్ళతోపాటు విశాలాంధ్ర చందాలు తిరుపతిలో మరో 50 పెంచాలని, పుత్తూరు, కార్వేటినగరం, నగరి, పుంగనూరు, మదనపల్లె చిత్తూరులో ఏజెన్సీలు ప్రారంభించాలని సమితి సమావేశంలో నిర్ణయించారు.

పార్టీ సభ్యత్వాన్ని పెంచడానికి మారుమూలాంతం నాటికి కార్వేటినగరి, పుంగనూరు, మదనపల్లె తాలూకా కేంద్రాల్లో పార్టీ ఆఫీసులు ప్రారంభించాలని నిర్ణయించారు.

దాదు7 జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ గంగం వెంకటశివయ్య ప్రసంగిస్తూ పార్టీకార్యక్రమాలను సమీక్షించారు. (వి. వి.)

భాస్కరరావు మృతి

మార్కాపురం, జనవరి 2

మార్కాపురం తాలూకా దోరణాల గ్రామం హోటల్ యజమాని భాస్కరరావు ఇటీవల మరణించారు. ఈయన దాదాపు 30 ఏళ్ళ క్రితం కేరళమంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. అప్పటినుండి పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి వున్నారు. నిర్బంధ కాలంలోనైతం పార్టీకి ధైర్యంగా నిల్చారు ప్రతి సందర్భంలోనూ పార్టీ నిధికి శక్తి వంచన లేకుండా విరాళమిచ్చేవారు ఈయన మృతికి తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసి కుటుంబానికి సానుభూతి తెలిపింది.

చాస్నాలాకు సోవియట్, పోలిస్ పంపులు, నిపుణుల రాక

చాస్నాలా జనవరి 1

చాస్నాలా బొగ్గు గనులలోని నీటిని తోడి వేసేందుకు సోవియట్, పోలెండ్‌లనుండి పంపులు ఇతర పరికరాలతోసహా నిపుణుల బృందాలు నేటి రాత్రి ఇక్కడికి చేరాయి.

నానాకరంగా ఉన్న గని పంపులలో నేడు నిముషానికి 5500 గాలన్ల నీరు తోడగా నీటి మట్టం 7.32 మీటర్లకు తగ్గింది. ఇంకా 61.45 మీటర్ల లోతు నీరుంది. సోవియట్, పోలిష్ పంపులతో నేటి రాత్రికే మరింత నీరు తోడడం మొదలవుతుంది.

15 మంది సభ్యుల సోవియట్ బృందం నేరుగా మాస్కోనుండివచ్చి కార్మికమంత్రి రమణారెడ్డి, స్థానిక గని నిపుణులతో తర్వాతనే అనంతరం గనిని పరిశీలించింది.

నిముషానికి 1240 గాలన్లు తోడగల 24 పంపులతోసహా పోలెండ్ బృందంవచ్చింది. ఇద్దరు పోలిష్ నిపుణులు నిన్ననే యిక్కడికి చేరారు.

2500 గాలన్ల నీరు తోడగల 18 అమెరికా పంపులు వచ్చాయని బీహార్ ప్రభుత్వ కార్యదర్శి వాట్సాల్ చెప్పారు. అవి పంపుల ఏర్పాటుకు పొంకేకర ఇబ్బందులున్నాయన్నారు.

విద్యుత్ లేని దుస్థితి

ఇంత దేశాల పంపులు ఏర్పాటుకు స్థలాలు చూడడం వాటికి విద్యుత్ సరఫరా చేయడం అధికారులకు పెద్ద సమస్యగా తయారయింది.

నాగపూర్‌నుండి తెప్పించిన నాలుగు పంపులను (1000 గాలన్ల శక్తి) కూడా తక్కువ వోల్టేజ్‌వల్ల వినియోగించడం సాధ్యపడలేదు.

సోవియట్, పోలిష్ పంపులు పనిచేయడం ప్రారంభిస్తే నిముషానికి 1000 గాలన్ల నీరు తోడడం సాధ్యపడుతుందని శ్రీ రమణారెడ్డి చెప్పారు. సోవియట్, పోలిష్ పంపుల ఏర్పాటుకు మూడు రోజులవుతుందని చెప్పారు.

రైల్వేల సాయం

82 ఉక్కు గొట్టాలున్న 7 బోగీలను ప్రత్యేక రైలును చాస్నాలకు అగ్నియ రైల్వే పంపింది. దూర్కా లా కర్మాగారంలో రాత్రికి రాత్రే వాటిని తయారు చేసి ఇంత రైళ్ల రాక పోకలు అపి దీనిని పంపారు.

సహాయ కార్యక్రమాల గురించి ధన్‌బాద్‌లోని ప్రధాని శ్రీమతి గాంధీకి వివరించిన అనంతరం కార్మికమంత్రి శ్రీ రమణాదరెడ్డి ఇక్కడికి తిరిగి వచ్చారు.

బీహార్ ముఖ్యమంత్రి రేపు గనికి రానున్నారు. కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ కూడా మళ్ళీ వస్తారు.

తుటుంబాల సాయానికి కార్మికులకు సెలవులు

గని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోగలిగేలా 1-0 మంది కార్మికులకు ఇండియన్ మైన్స్ అండ్ స్టీల్ కంపెనీ (ఇస్కో) ప్రత్యేక సెలవులు మంజూరు చేసి వారి కుటుంబాలను యాజమాన్యం పోషిస్తుంది.

బొగ్గుగని ప్రమాదం సంభవించిన విధిని ఏర్పాటుచేసే కమిషన్‌ని కేంద్రం ఎంపికచేయగలదని కేంద్ర ఇంధన శాఖ డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ నేడు పార్లమెంటులో చెప్పారు. రాష్ట్రంలోని 1 లక్షల మంది ఒక రోజు ఎత్తివేతను నిరసిస్తూ దాదాపు 1 లక్షమంది కూలీలు పనులు కానున్నట్లన్నారు.

ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి రు. 50 వేలు పరిహారమివ్వనున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ ఢిల్లీలో ప్రకటించారు.

ఎయిర్‌లైన్స్ సాంకేతిక సిబ్బందికి వేతనాలపెంపు

న్యూఢిల్లీ జనవరి 1

ఇండియన్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యానికి భారత వైమానిక సాంకేతిక సిబ్బంది అసోసియేషన్ ఎదుట కుదిరిన ఒప్పందం ప్రకారం ఎయిర్‌లైన్స్‌లో చెందిన 2,000 మంది సాంకేతిక సిబ్బందికి అమలుగా వేతనాలు లభిస్తాయి.

ఈ ఒప్పందం ప్రకారం సాంకేతిక సిబ్బందికి 10 శాతం ఇంటి అద్దె అలవెన్సు లభిస్తుంది. అయితే గరిష్ట పరిమితి రు. 400 లు కలుపుతూ గ్రేడ్‌ను బట్టి రు. 70 లు అదిస్తుంది.

కొసిగిన్, ఫోర్డ్‌ల సంతాప సందేశాలు

చాస్నాలా గని ప్రమాదంపట్ల సోవియట్ ప్రధాని కొసిగిన్ తీవ్ర విచారాన్ని, సానుభూతిని వెలిబుచ్చారు.

ప్రధాని శ్రీమతి గాంధీకి ఒక సందేశంలో "చాస్నాలా సంఘటన వార్తలు విని మేమంతా విచారించాం. ప్రమాదానికి గురైన కార్మికుల కుటుంబాలపట్ల మా సానుభూతిని దయచేసి స్వీకరించండి" అన్నారు.

రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్‌కు పంపిన సందేశంలో అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ ఇలా తెలిపారు:

"బీహార్‌లో సంభవించిన గని ప్రమాదం గురించి మేము విచారిస్తున్నాం. ఈ సందర్భంగా భారత ప్రజలకూ, మీకూ అమెరికా ప్రజల, సానుభూతి అందజేస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా సానుభూతి అందిస్తే కృతజ్ఞుణ్ని.

హంగరీ ప్రధాని లాజార్, కాంబోడియా అధినేత నువాన్‌చెలు కూడా సందేశాలు పంపారు.

కొత్తగూడెంగని కార్మికుల సానుభూతి

కొత్తగూడెం, జనవరి 1

చాస్నాలా బొగ్గుగనులలో జరిగిన ప్రమాదం పట్ల సింగరేణి కార్మిక యూనియన్ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసింది.

ప్రమాదంలో చిక్కుకోపోయిన వారి కుటుంబాలకు గత నెల 27 న జరిగిన సెంట్రల్ కౌన్సిల్ సమావేశం సానుభూతిని తెలియచేసింది.

బొగ్గుగనులలోపల మృత్యువుతో పోరాడుతుంటే అందుకే ప్రమాదాల నివారణ చర్యలకు ప్రాధాన్యతనివ్వాలని కార్మికవర్గం పదే పదే డిమాండ్ చేస్తుందని సెంట్రల్ కౌన్సిల్ పేర్కొంది.

గని ప్రమాదంలో మరణించిన కుటుంబాల సహాయార్థం రు. 2 లక్షల చొప్పున ఈరోజు ముఖ్యమంత్రికి అందచేశారు.

ప్రత్యేక రైలు

ప్రధాని రాక సందర్భంగా

విజయవాడ, జనవరి 1

కడపజిల్లాకు ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వస్తున్న సందర్భంగా జనవరి 6 న కడప వాల్తేరు రామచంద్రపురం మధ్య దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు నడుపుతుంది.

జనవరి 3 వ తేదీ ఉదయం 5 30 గంటలకు జయలుదేరే ప్రత్యేక రైలు మధ్యాహ్నం 12 గంటకు వాల్తేరు చేరుకుంటుంది. తిరిగి ఆ రైలు సాయంత్రం 6 30 గంటలకు వాల్తేరు నుండి జయలుదేరి తెల్లవారు ఝామున 1 30 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది.

ప్రధాని మంత్రి ప్రసంగించే బహిరంగ సభలో పాల్గొనేందుకు వీలుగా అన్ని స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది.

ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకు గాను మద్రాసు-బొంబాయి ఎక్స్‌ప్రెస్, పూరి రేణిగుంట ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రాజమండ్రి-వాల్తేరుల మధ్య అదనపు బోగీలను తగిలిస్తారు.

స్వాతంత్ర్య యోధులు విఠల్‌రావు మృతి

హైదరాబాద్ జనవరి 1

స్వాతంత్ర్య సమరయోధులు హైకోర్టు న్యాయవాది శ్రీ పి. విఠల్‌రావు ఇటీవల గుండెపోటుతో మరణించారు.

హైదరాబాద్‌లోని హైకోర్టు న్యాయవాదుల సంస్థ చైర్మన్‌గా శ్రీ విఠల్‌రావు న్యాయవాదుల సంఘాలకు ప్రతినిధిగా ఉన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీ విఠల్‌రావు మృతికి సంతాపసూచకంగా న్యాయస్థానాన్ని ఒకరోజు మూసివేశారు.

ప్రసంగిస్తున్న శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి

ఉరవకొండలో పెద్ద బహిరంగసభ

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా

ఉరవకొండ, జనవరి 2

కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భం అనంతపురం జిల్లా ఉరవకొండలో గత నెల 24న పెద్ద బహిరంగసభ జరిగింది.

పట్టణ పార్టీ నిర్మాతల్లో ఒకరైన శ్రీ గుంతకల్లు నెల్లుకల్లప్పను దుర్మాణానికి సంతాపం తెలిపారు.

రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ వి కె నారాయణరెడ్డి ప్రసంగిస్తూ పార్టీ చరిత్రను దేశరాజకీయాలలో పార్టీ పాత్రను వివరించారు. అనంతరం శ్రీ కల్లప్ప జీవిత చరిత్రను వివరించారు.

పన్నాలింపబడిన శ్రీ కల్లప్ప సభకు అధ్యక్షత వహించారు.

తరిశిలో సభ

ప్రకాశంజిల్లా దరిశి లో గత నెల 29 న పెద్ద బహిరంగసభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టుపక్షపు కార్యదర్శి శ్రీ కందిరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర నాయకులు శ్రీ గజల్ పల్లయందా రెడ్డి ప్రసంగిస్తూ గత 50 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీ నడిపిన పోరాటాలను, అనుభవించిన అటు పోట్లను వివరించారు.

అనంతరం జిల్లా పార్టీ నాయకులు మిడతల వెంకట సుబ్బయ్య, జాంబర్లి వెంకట సుబ్బయ్య ప్రసంగించారు.

కామ్రేడ్ ఇమామ్ మృతివీరులకు జోహార్లు అర్పిస్తూ ఉత్తేజకరంగా పాట పాడారు.



భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల ముగ్గు. (ఆరోటి పద్మావతి - ప్రొద్దుటూరు)

అత్తిలిలో పెద్ద ప్రజా ప్రదర్శన

తణుకు, డిసెంబరు 31

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా తణుకు తాలూకా అత్తిలిలో డిసెంబరు 29 న, 2 వేల మంది తో బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో అత్తిలి, వరిపేడు, కోమర్రు, బల్లిపర్రు, తిరుపతిపురం, కపవరం, రేలంగి, గుమ్మంపాడు మరియు ఆరవల్లి కంచుమర్రు పెనుమంట్ర ఈడూరు, పిన్నింటిపురం తదితర గ్రామాలనుండి ప్రజలు వచ్చి పాల్గొన్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టుపక్షపు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ వి హెచ్ మణ్యం తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ మద్దా వెంకటస్వామి జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కటారి భిమారావు, తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పోతరాజు, శ్రీ పుల్లేశ్వరరావు తాలూకా కౌన్సిల్ సభ్యులు, శ్రీ వంకాయల తుంగరావు శ్రీ పోలిశెట్టి అప్పారావు, అత్తిలి ఎర్రగడ్డ పొలాయిలో పన్నాలింపబడినవారు శ్రీయుతులు యార్లగడ్డ పోలిశెట్టి సంపు అప్పారావు, వంకినేని సత్యనారాయణ, కర్ణం సింహాచలం, పి పోలిశెట్టి అప్పారావు కడుపు రాములు, మృతవీరుల భార్యలు నల్లా కోటేశ్వరమ్మ, పి భానుమతి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సంతు అంజయ్యలు ప్రదర్శనకు అగ్రభాగాన నడిచారు.

ప్రదర్శనలో రెండు బ్యాండు మేళాలు డప్పులు, రెండెడ్ల బండ్లు, రథాలు, అగ్రభాగాన కర్రపాయి ట్రాక్టర్‌పై లెనిన్ చిత్రపటం ప్రత్యేక అక్షరాలతో నినాదాలు వంటివి వాతావరణాన్ని స్ఫూర్తిగా చేసేవిధంగా బాణాసంచా కాల్చబడింది.

ప్రదర్శన అనంతరం సంగ మార్కెట్ దగ్గర శ్రీ మద్దాల వెంకటస్వామి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

శ్రీ పోలిశెట్టి అప్పారావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

ఎర్రగడ్డ శ్రీయుతులు వంకా సత్యనారాయణ, వి హెచ్ మణ్యం, కటారి భీమరాజు, మద్దాల వెంకటస్వామి ప్రసంగించారు. సంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

శ్రీ పోలిశెట్టి అప్పారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 1

క్రమశిక్షణను పాటించి, కష్టపడి పని చేయవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ తన నూతన సంవత్సర శుభాకాంక్షల సందేశంలో ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా, ప్రజలు సంతోషకరమైన జీవనాన్ని గడిపాలనికోరుతూ, క్రమశిక్షణతో కలిసి పనిచేసినట్లయితే ప్రజలందరూ సౌఖ్యంగా పురోగమించేందుకు దేశ ప్రగతికి తోడ్పడుతుందని అయన తెలిపారు.

శ్రీమతి గాంధీకి అంతర్జాతీయ అవగాహన అవార్డు

న్యూఢిల్లీ, జనవరి 1

ప్రధాని శ్రీమతి గాంధీకి "1976 అంతర్జాతీయ సదవగాహన" అవార్డు వచ్చింది.

అంతర్జాతీయ సదవగాహన భారతీయ సంస్థ నేడిక్కడ చేసింది. శ్రీమతి గాంధీకి ఇచ్చిన ప్రశంసాపత్రం ఢిల్లీలో ఉపాధ్యక్షుడు శ్రీ గౌరీ ముర హరి పోషకులుగా ఉన్న ఈ సంస్థ శ్రీమతి గాంధీకి ఒక మీటు, అభినందన గ్రంథం బహూకరించనున్నది.

ఇటువంటి అవార్డు 1974 లో రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ అందుకున్నారు. 1974 లో అమెరికా ఏ దేశాంగ మంత్రి కిసింగర్‌కు యిచ్చారు.

"జిల్లెళ్ళమూడి అమ్మ" ఇంట్లో దొంగతనం

హైదరాబాదు, జనవరి 1

గుంటూరు జిల్లా జిల్లెళ్ళమూడిలోని "జిల్లెళ్ళమూడి అమ్మ" ఇంటిపై 40 వ తేదీ రాత్రి దాదాపు 40 మంది దాడిచేసి 100 తులాల బంగారం, రు. 1, వేల పెట్టెలను దోచుకొనిపోయారని, నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది. దాడి చేసిన వారు సెక్యులైట్లని అనుమానిస్తున్నారు.

కత్తులు, గొడ్డళ్ళు, ఈటెలు బాకులు ధరించిన 20 మంది ఇంటిపై దాడి చేసి అనేక నాటు బాంబులకు పేల్చారు. సెక్యులైట్ కానిస్టేబుల్ యిబ్బందిలో తెలుస్తున్నది. బాంబు పేలుళ్ళలో ముగ్గురు గాయపడ్డారు. ఈటె తగిలి ఒక వ్యక్తి గాయపడ్డాడు.

చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ

జనవరి 5 లోగా బకాయిలు చెల్లించకపోతే స్వాధీనం

ప్రాంతీయ రైతు మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

చల్లపల్లి, జనవరి 1

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించవలసిన బకాయిలు 61 లక్షలు జనవరి 5 వ తేదీలోగా చెల్లించే విధంగా చూడాలని లేనట్లయితే ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోవాలని చల్లపల్లి సుగర్ ఫెడరేషన్ రైతు మహాసభ డిమాండ్ చేసింది.

బకాయిలు చెల్లించ చేయడంతోపాటు ఫ్యాక్టరీని సక్రమంగా నిర్వహించి 2 వేల మంది రైతులను ఆదుకోవాలని మహాసభ కోరింది. గత నెల 30 వ తేదీన శ్రీ చేమూరి వెంకట సత్యన్యాయ అధ్యక్షతన జరిగిన మహాసభకు 350 మందికి పైగా చెరకు రైతులు, వివిధ రాజకీయ పార్టీలవారు హాజరయ్యారు.

చెరకు రైతుల సంఘం కన్వీనర్ శ్రీ పంచ్ ప్రసాద్ మహాసభ ప్రారంభంలో రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ వై. కృష్ణారావు ఉద్యోగులు పరిషత్ అధ్యక్షులు (జిల్లాంతర్గత తిరిగి పర్యటనం)లను వేదికపైకి ఆహ్వానించారు. అధ్యక్షులు శ్రీ ప్రసాద్ 1973-74 సంవత్సరానికి ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తూ ఏవేదిక ప్రసంగించారు.

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలకు పరిష్కారం చేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్వహణ బాధ్యతను తీసుకోవాలని శ్రీ కృష్ణారావు కోరారు.

రైతులందరు విభేదాలు విస్మరించి యీనాడు ఎదురవుతున్న సమస్యలపై పరిష్కారానికి జనవరిలో రాష్ట్ర రైతు సంఘం తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని పాల్గొని హక్కుల సాధనకు కృషి చేయాలని శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

బెల్లం చెరకు, ప్రతి రైతులు యితర పంటలువేసే రైతులు కూడా గిట్టుబాటు ధర లభించకపోవడంలేదని ప్రభుత్వపరంగా గిట్టుబాటు ధరకు హామీ కల్పించాలని శ్రీ కృష్ణారావు కోరారు.

రైతులందరు ఐక్యతతో ఉన్నట్లయితే ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు రద్దుచేయాలని, బెల్లం తయారుచేసే రైతులపై అమ్మకం పన్నును ఉపసంహరించాలని, చెరకు పంటపై రెండు పంటలకు మూడుసార్లు వాణిజ్య పంట పన్ను వసూలు విధానాన్ని, ఒక పంటకు ఒకేసారి పన్ను వసూలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని మహాసభ మరికొన్ని తీర్మానాల్లో డిమాండ్ చేసింది.

అలాగే ఫ్యాక్టరీ బోనస్‌లో మిగిలివుండే చెరకును రైతులు బెల్లం చేసుకోవడానికి, ఇండుసారిలకు తీసుకొనడానికి అనుమతిందాలని, తక్కువ కరువున్న ప్యాక్టరీల బకాయిలు చెల్లించేవరకు, తెలంగాణా అమ్మేవరకు కలుపు చేయాలని విద్యుత్ చార్జీల పెంపు విధానం రద్దుచేయాలని మహాసభ కోరింది.

శ్రీ గోరెపాటి లీలాకృష్ణయ్య అధ్యక్షులుగా, శ్రీ పంతి ప్రసాద్ కార్యదర్శిగా మహాసభ ఘనమైన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

ఉపాధ్యక్షులుగా శ్రీ కొర్రపాటి గోపాలకృష్ణయ్య, మూలి వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ కంతంనేని రామయ్యలతోపాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగం

మహాసభలో శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ కూలీలు పనిముట్లు పరికరాలు ఖరీదు పెంచడంతోపాటు అవసరాలు వున్నప్పటికీ చల్లపల్లి ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ సరిగ్గా నిర్వహించక పోవడంతో అటు నష్టపోవడమేగాక రైతులను కూడా నష్టపెడుతున్నదని విమర్శించారు.

గతంలో అనేకసార్లు ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగింది. అయినా ప్రభుత్వం మిలుయజమానులు అనుకూలవైఖరిని వ్యవహరిస్తున్నదని, కనుక రైతాంగం అందరూ సమర్థవంతమైన ప్రభుత్వం తమకు నెడల్లు వత్తిడి తెచ్చి పనులు చేయించాలని సూచించారు.

ఒకవైపున వ్యవసాయం ఖర్చులు పెరిగి పోతుండగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించకపోవడం లేదని ప్రభుత్వపరంగా గిట్టుబాటు ధరకు హామీ కల్పించాలని శ్రీ కృష్ణారావు కోరారు.

రైతులందరు ఐక్యతతో ఉన్నట్లయితే ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు రద్దుచేయాలని, బెల్లం తయారు చేసే రైతులపై అమ్మకం పన్నును ఉపసంహరించాలని, చెరకు పంటపై రెండు పంటలకు మూడుసార్లు వాణిజ్య పంట పన్ను వసూలు విధానాన్ని, ఒక పంటకు ఒకేసారి పన్ను వసూలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని మహాసభ మరికొన్ని తీర్మానాల్లో డిమాండ్ చేసింది.

అలాగే ఫ్యాక్టరీ బోనస్‌లో మిగిలివుండే చెరకును రైతులు బెల్లం చేసుకోవడానికి, ఇండుసారిలకు తీసుకొనడానికి అనుమతిందాలని, తక్కువ కరువున్న ప్యాక్టరీల బకాయిలు చెల్లించేవరకు, తెలంగాణా అమ్మేవరకు కలుపు చేయాలని విద్యుత్ చార్జీల పెంపు విధానం రద్దుచేయాలని మహాసభ కోరింది.

శ్రీ గోరెపాటి లీలాకృష్ణయ్య అధ్యక్షులుగా, శ్రీ పంతి ప్రసాద్ కార్యదర్శిగా మహాసభ ఘనమైన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

ఉపాధ్యక్షులుగా శ్రీ కొర్రపాటి గోపాలకృష్ణయ్య, మూలి వెంకటేశ్వరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ కంతంనేని రామయ్యలతోపాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగం

మహాసభలో శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ కూలీ రేటు పెంచాలని పరికరాలు ఖరీదు పెంచడంతోపాటు అవసరాలు వున్నప్పటికీ చల్లపల్లి ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ సరిగ్గా నిర్వహించక పోవడంతో అటు నష్టపోవడమేగాక రైతులను కూడా నష్టపెడుతున్నదని విమర్శించారు.

గతంలో అనేకసార్లు ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌ను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగింది. అయినా ప్రభుత్వం మిలుయజమానులు అనుకూల వ

సామాజిక మార్పులకు సాధనంగా పార్టీని రూపొందించాలి

కాంగ్రెస్ వాదులకు ప్రధాని విజ్ఞప్తి

కామగుండమూడపనగర్, జనవరి 1

సామాజికమార్పులు తీసుకువచ్చేందుకు శాస్త్రవమైన సాధనంగా పనిచేయడానికి వీలుగా అన్ని స్థాయిలలోను కాంగ్రెసును పటిష్టపరంగా చేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు విధానాలను ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకికవిధానాలను కాంగ్రెస్‌వాదులు ప్రచారం చెయ్యాలనడంలో సందేహం లేదనీ, క్రిందిస్థాయినుండి కాంగ్రెసును నిర్మిస్తేకాని, ప్రజలతో అది సజీవసంబంధాలను ఏర్పాటు చేసుకోలేదనీ ఎ. ఐ. సి. సి. మహాసభ చివరి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ప్రతిజిల్లాలోను కాంగ్రెసు కమిటీలను ఏర్పరచి, ఆయాప్రజల రోజువారీ సమస్యలను తీసుకుని, ప్రముఖసమస్యలపై క్రమబద్ధంగా పరిష్కరిస్తూవుండాలనీ, జిల్లా స్థాయిలో యువజన, మహిళా, కార్మిక, రైతుల విభాగాలను పటిష్టపరచం చెయ్యవలసిన అవసరత కలదని వక్కాణించారు.

కాంగ్రెసు ఒక పార్టీకాదనీ, అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన ప్రజా ఉద్యమమనీ, అయినప్పటికీ కొత్త ఎదుగుదలలో దేశంలో ఎదురౌతున్న సవాళ్లను ఎదుర్కోడానికి వీలుగా కాంగ్రెసును పటిష్టపరచం చెయ్యవలసిన అవసరత కలదని ప్రధాని తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బరువా 1976 సంవత్సరాన్ని కాంగ్రెస్ నిర్మాణ సంవత్సరంగా పేర్కొన్నదృష్ట్యా కాంగ్రెసును పటిష్టపరంగా చెయవలసిందిగా అనే విజ్ఞప్తిచేశారు.

కొన్ని జిల్లాలలో కాంగ్రెసు ఆఫీసులను మూసివుంచుతున్నట్లు, లేదా ఆఫీసు బరువు ఎక్కువ కాలం జిల్లా ముఖ్యకేంద్రంలో వుండడం లేదని తన దృష్టికి వచ్చిందనీ ఇక ముందు అలాకాక కాంగ్రెసు ఆఫీసులు ఎప్పుడూ పనిచేస్తూంటేట్లు చర్యలు తీసుకొని, కాంగ్రెసు అధ్యక్ష, సామాజిక కార్యక్రమాలను చర్చించే కేంద్రాలుగా వాటిని అభివృద్ధి పరచాలనీ చెప్పారు

ప్రతిరాష్ట్రానికి ప్రజలకు మధ్య కాంగ్రెసు ఒక వారధిగా పనిచెయ్యాలనీ, ప్రజలతో సమన్వితసంబంధాలు పెట్టుకుని, కాంగ్రెసు కార్యక్రమాలాపాలన్నిటిలోను ప్రజల భాగస్వాములు చెయ్యాలనీ తెలిపారు.

ప్రధాన మంత్రికి భగత్‌సింగ్ డైరీ

కామగుండమూడపనగర్, జనవరి 1

జైలులో వున్నప్పుడు భగత్‌సింగ్ రాసిన డైరీని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి బహూకరించారు.

ఎ. ఐ. సి. సి. స్వాతంత్ర్య యోధుల విభాగం సమావేశ సందర్భంగా వీటిని అందజేయటం జరిగింది.

భగత్‌సింగ్ జైలులోవున్నప్పుడు దుమ్ము కుంటూ వున్న మత్తగందాన్ని మా శ్రీమతి గాంధీకి అందచేశారు.

లోకమాన్యులైన గంగాధర్ తిలక్ భగత్ సింగ్‌కు బహూకరించిన జాడ్ మహాలీ సమానాను కూడ ప్రధానికి అందచేశారు.

విదేశీ సౌహార్ద ప్రతినిధుల సందేశాలు

కామగుండమూడపనగర్, జనవరి 1

కాంగ్రెసు మహా సభకు విదేశాలనుండి హాజరైన సౌహార్ద ప్రతినిధులు ప్రపంచ శాంతి అభివృద్ధిదిందుకున్న దేశాలమధ్య సహకారం విషయంలో శ్లాఘనీయమయిన పాత్ర వహిస్తున్న భారత్‌కు అభినందనలు తెలిపారు.

మహాసభలో టాంజానియా, ఇరాక్, సిరియా, బ్రిటన్‌లనుండి వచ్చిన నాయకులు మాట్లాడుతూ అసియా ఆఫ్రికాలలో విముక్తి పోరాటాలకు భారత్ యిచ్చిన తోడ్పాటును ప్రశంసించారు.

భారత్‌తో సహకారానికి వారు పరిధి ఉత్సుకతను పెంచడించారు వారు తమ దేశ ప్రజలు తరపున భారతప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ సౌహార్ద ప్రతినిధివర్గ నాయకులు మిస్ జెన్నీలీ నిన్న మహాసభలో మాట్లాడుతూ భారతదేశంలో యువ కాంగ్రెస్ కార్యకర్తలపై వారు రాజకీయ స్వాతంత్ర్యానికై వారి పెద్దలు పోరాటంచేసినప్పటికన్నా ఎక్కువ బాధ్యత వుందన్నారు.

ఆఫ్రో-ఏషియన్ రైతాంగ కార్యదర్శి కామ్రేడ్ కొంబో మాట్లాడుతూ హిందూ మహాసముద్రం శాంతి మండలంగా వుండేందుకై అయా తీర దేశాలన్నీ ఒక సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు

ఇరాక్ ప్రతినిధివర్గ నాయకులు షిందాలీ అలావామీ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అభివృద్ధి కిరోదక శక్తులు సృష్టించిన సంక్షోభాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విజయవంతంగా ఎదుర్కొనటంవల్ల ఆనందం వ్యక్తం చేశారు

టాంజానియా సమాచార ప్రాడ్‌కాస్టింగ్ మంత్రి దాదీ ఎస్ మాగో మాట్లాడుతూ టాంజానియా, భారత్ ఉభయులూ నాణ్యులని సమసమాజ స్థాపనకు రెండు దేశాలు కృషిచేస్తున్నాయనీ తోడ్పడ్డాయనీ అన్నారు

14 శాతం మేరకు పెట్టుబడుల రేటు

కామగుండమూడపనగర్, జనవరి 1

ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడుల రేటు దాదాపు 14 శాతం వున్నట్లు ఇటీవల జరిపిన అధిక సమీక్షలో వెల్లడైంది. దేశంలోని పొదుపు మొత్తాలు 12 శాతం మేరకు ఉన్నట్లు సమీక్షలో వెల్లడయింది. డా. కాంగ్రెస్ నేతృత్వంలో సమావేశాల సందర్భంగా సమీక్ష పత్రం ప్రచురించారు.

1975-76 లో పెట్టుబడులు రేటు బాగా పెరిగే అవకాశమున్నదని ఇటీవలి సంవత్సరాల్లో పెట్టుబడుల రేటులో అట్టే మార్పు లేదనీ తెలిపారు

ఆదాయ పెరుగుదల రేటుకంటే అధికోత్పత్తి రేటు ఇటీవల ఎక్కువ పెరిగినట్లు సమీక్షలో తెలియజేశారు.

1975-76 లో 11½ కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు సంతృప్తికరమైనవి భావిస్తున్నారు.

పోషణలిజం కోరేవారికి విజయం

— మాజీమ్యా

కామగుండమూడపనగర్, జనవరి 1

"సోషలిజంవేపు నడిచేలేని పురోగమనం సాధించాలని కోరేవారికి ప్రస్తుతం ముగిసిన ఎ. ఐ. సి. సి. సమావేశం విజయమని కాంగ్రెసు సాధారణ కార్యదర్శి శ్రీ హరిదేవ్ మాజీమ్యా వెల్లడించారు.

దేశంలో ప్రజాతంత్ర పోషణలున్ని, క్రమశిక్షణను సాధించేందుకు ఈ సమావేశం ఉపకరించింది శ్రీ వి. గంగాదేవ్ (జరిపా) అన్నారు.

వచ్చే ఎ. ఐ. సి. సి. కి ఆంధ్ర-పశ్చిమ బెంగాల్‌ల ఆహ్వానం

కామగుండమూడపనగర్, జనవరి 1

వచ్చే ఎ. ఐ. సి. సి. ప్లీనరీ సమావేశం ఎక్కడ జరుపుతారో అనే ఆసక్తి ఆంధ్ర, పశ్చిమ బెంగాల్‌లలో నెలకొంది.

పై రెండు రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఆతిథ్యం యిచ్చేందుకు సంసిద్ధత తెలిపాయి. కాంగ్రెసు కార్యవర్గం పరిశీలించి నిర్ణయం చేస్తుంది.

తర్వాత ఎ. ఐ. సి. సి. సమావేశానికి, ఎన్నికల తేదీలు, హామీపత్రం, ప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్ ఒప్పందాలు అతిథ్యం యివ్వడానికి ముందుకు వచ్చాయి

ప్లీనరీ సమావేశం ముగింపు

రామగుండమూడపనగర్, జనవరి 1

ఎ. ఐ. సి. సి. ప్లీనరీ సమావేశం ఇవ్వాళ్ళటితో ముగిసింది

ముగింపు సమావేశంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువాలు మాట్లాడుతూ ప్రజలకు ప్రయోజనకరమైన సమ్మిళిత ఆర్థిక విధానాలతో కాంగ్రెసు పనిచేయాలని పిలుపునిచ్చారు. వారి ప్రసంగాల అనువాదం ప్రజలకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వారి ప్రసంగాల అనువాదం ప్రజలకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రాజకీయ ఆర్థిక అంతర్జాతీయ సమస్యలపై పార్టీ విధానాలకు సంబంధించి అవగాహన తెలిపింది. వచ్చే ప్లీనరీ సమావేశం దాకా యీ సమావేశం రూపొందించిన తీర్మానాలు మార్గదర్శక సూత్రాలుగా వుంటాయి

సవాళ్ళను ఎదుర్కొనేందుకు జాతీయ స్థాయిలో శీఘ్ర కృషి జరపాలని ప్రజలకు సమావేశం విజ్ఞప్తి చేస్తూ, ప్రపంచంలో బలహీనులకు పీడితులకు సంఘీభావం మరింత పెంపొందించేందుకు సమావేశం తీర్మానించింది

ఫాసిస్టు శక్తులు అప్రజాస్వామిక పోకడలకు అతిగాదు దుస్సాహసం చేస్తున్నప్పుడు ప్రజలకు ధైర్యంగా వాస్తవ పోరాటాన్ని కొనసాగిస్తుందని సమావేశం తెలిపింది ఈ శక్తులు ప్రజాతంత్ర విలువలను ఏమాత్రం గౌరవించలేదని తేలిపోతున్నది వ్యక్తిగత నిరసనతులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలని నాయకులు పిలుపునిచ్చారు

ఎన్నికల తేదీలు త్వరలో ప్రకటించాలని కోరింది

వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న విషయానికి సంబంధించిన వూహాగానాలకు స్వస్తి చెప్పబడింది

సంవత్సరంపాటు లోక్‌సభ పదవీకాలం పొడిగించడం ద్వారా లోక్‌సభ ఎన్నికలను వాయిదా వేయాలని కోరింది

దేశానికి పెరిగిన విపత్తు తొలగినందున అత్యవసర పరిస్థితి ఎత్తివేసినది లేదని ప్రధాన మంత్రి స్వయంగా ప్రకటించారు

నిన్నటి ప్లీనరీ సమావేశంలో ప్రధాన మంత్రి చదివిన ప్రసంగంలో దేశాలకి మిన్నన్నివిధాల సహకరించిన సోవియట్ యూనియన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

కొన్ని విదేశ శక్తులు వారి ఎజంట్లు సమయంకోసం పొంచివున్నాయని తెలిపారు

మహాసభలకు దాదాపు నాలుగు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు

1974 లో జరిగిన ఎ. ఐ. సి. సి. పార్టీ సమావేశానికి చేసిన సవరణలను ప్లీనరీ సమావేశం ఆమోదించింది

వర్కింగ్ కమిటీలు వదలి కొలాన్ని వచ్చే ఎన్నికలదాకా పొడిగించేందుకు అంగీకరించింది

విశాఖ మేయర్‌గా అధ్యక్షునిగా రామనాథ్

విశాఖపట్నం, జనవరి 2

విశాఖపట్నం హిందూస్తాన్ షిప్‌యార్డు అధ్యక్షులుగా మేనేజింగ్ డైరెక్టర్‌గా రేర్ అడ్మిరల్ కె. ఎస్. రామనాథ్ నిన్న పదవీ స్వీకారం చేశారు.

అదే సందర్భంలో షిప్‌యార్డు అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ బాలకృష్ణట్టి విస్వనాథ్ ఎమ్.పి. మినహా చేశారు

నిన్న రూపొందిన దాధ్యతల స్వీకరించిన శ్రీ రామ్‌నాథ్ నౌకాదళ ప్రధాన కార్యాలయంలో పనిచేశారు. ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో అయినప్పటికీ నౌకానిర్మాణం, మరమ్మత్తు తదితర విభాగాల్లో నైపుణ్యంగలవారు.

ఆయన ఇంతకుముందు అనేక ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు

కెనడా శాస్త్రవేత్తకు డాక్టర్ ఆఫ్ సైన్సెడిగ్రీ

ఉస్మానియా యూనివర్శిటీ

హైదరాబాద్, జనవరి 1

కెనడా జాతీయ పరిశోధనమండలిలో ఫిజిక్స్ విభాగం అధిపతి శ్రీమతి ప్రమీలా అయిన గెర్‌హార్ట్ హార్డ్‌బర్గ్‌కు ఇటీవలి కిందట జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఉస్మానియా యూనివర్శిటీ డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని బహూకరించింది

స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ హర్డ్‌బర్గ్ గత రెండు దశాబ్దాలుగా అణు డోలాలకోండికి ప్రత్యేక సౌకర్యాలను రద్దుచేసే వర్గీకరణను సూచిస్తూ స్థాపించేదిశగా ముందుకు పోతున్నామని, మరోమాటలో చెప్పాలంటే విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధిపరచాయని అన్నారు. అయితే దేశసంబంధమైన విషయాలను పైచేయిగావుంచే విషయాన్ని విస్మరించడం జరుగుతుందన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ జి. నాగేశ్వరరెడ్డి స్వాగత వచనం పలికారు.

వ్యవసాయ ధరల కమిషన్ నూతన అధ్యక్షుడు

న్యూఢిల్లీ, జనవరి 2

కాన్పూర్‌లోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో అర్థిక విభాగం అధిపతి డాక్టర్ కామేశ్వర్ ప్రసాద్ వ్యవసాయ ధరల కమిషన్ నూతన అధ్యక్షులుగా నియమించబడ్డారు

శ్రీ ప్రసాద్ త్వరలో ఈ పదవిని చేపట్టగలరని భావించబడుతున్నది శ్రీ దర్శనారాయణ్ రాజీనామా చేయటంవల్ల ఈ పదవి ఖాళీగా వున్నది

పెండ్లి కానుక

కొత్తగూడెం, జనవరి 2

కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ సత్యబాబు స్వర్ణగారి ప్రథమ పుత్రిక వివాహం. పెళ్ళి మోహన్ సిద్దినేనగారి ద్వితీయ కుమారుడు శ్రీ అబ్బూరి నాథ్‌తో ఈ నెల 25 వ తేదీన జరిగే సందర్భంగా కమ్యూనిస్టుపార్టీకి రు 20 లు విరాళంగా యిచ్చారు

దేశమంతటా రు. 1313 కోట్ల గుప్తధనం ఐచ్ఛికంగా వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 1

దేశంలో ఇంతవరకు రు 1313 కోట్ల గుప్త ధనం స్వచ్ఛందంగా వెల్లడించబడిందని సాయంత్రం 6 గంటల వరకు వేసిన లెక్కింపులో వెల్లడయింది.

లెక్కింపు ఇంకా సాగుతోందని అధికారులు చెప్పారు. రు. 300 కోట్లు గుప్త ధనం వెల్లడయి ఇంతవరకు బొంబాయి, అగ్రస్థానం వహించింది. తరువాత కర్నాటకలో రు. 201 కోట్లు, తమిళనాడులో రు. 152 కోట్లు ఢిల్లీలో రు. 147 కోట్లు, అహ్మదాబాద్‌లో రు. 77 కోట్లు వెల్లడయాయి

పైన పేర్కొన్న 5 పెద్ద నగరాలలో వెల్లడయిన ధనం, మొత్తం ప్రకటనలోనే సగానికి పైగా ఉంది

మహారాష్ట్రలో రు. 420 కోట్లు

మహారాష్ట్ర మొత్తంలో రు 420 కోట్లు వెల్లడయి ఇంతవరకు అగ్రస్థానం వహించింది. తరువాత కర్నాటకలో రు. 201 కోట్లు, తమిళనాడులో రు. 152 కోట్లు ఢిల్లీలో రు. 147 కోట్లు, అహ్మదాబాద్‌లో రు. 77 కోట్లు వెల్లడయాయి

పైన పేర్కొన్న 5 పెద్ద నగరాలలో వెల్లడయిన ధనం, మొత్తం ప్రకటనలోనే సగానికి పైగా ఉంది

ఢిల్లీలో 150 కోట్లు

రాజధాని ఢిల్లీలో రు 150 కోట్లు వెల్లడయింది నిన్న ఒక్కరోజులోనే రు 67 కోటు గుప్త ఆదాయం బయటపడింది

60 శాతానికి పైగా కేసులు నిన్న ఆఖరి క్షణంలో వెల్లడయ్యాయని ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ చెప్పారు. చివరి నాలుగు రోజుల్లో ఈ వెల్లడి రెండింతలు పెరిగింది 6300 మంది నిన్న ఒక్కరోజునే రు 96 కోట్లు గుప్త ధనం బయట పెట్టారు. ఇందులో రు. 600 నుండి రు 2 కోట్ల వరకూ ప్రకటించిన వారున్నారు. సంపద పన్నుకు సంబంధించి అత్యధిక వ్యవహారాలు వెండి, బంగారు నగలకు సంబంధించినవి ఉన్నాయి

ఢిల్లీలో 150 కోట్లు

రాజధాని ఢిల్లీలో రు 150 కోట్లు వెల్లడయింది నిన్న ఒక్కరోజులోనే రు 67 కోటు గుప్త ఆదాయం బయటపడింది

ఆంధ్రప్రదేశ్‌లో రు.58 కోట్ల వెలడి

హైదరాబాద్, జనవరి 1

నిన్న అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం మీద రు. 58.20 కోట్ల గుప్త ధనం వెల్లడయింది

సంఘ సేవాధనం!

పూనాలో పెద్ద సంఘ సేవకులుగా పేరు పొందిన యిద్దరు ప్రముఖ వ్యాపారులు నిన్న ఆఖరి క్షణంవరకూ తటపటాయించి చివరకి రు 2.9 లక్షల గుప్త సంపదను వెలడించారు.

దీర్ఘదారిలో చివరి వరకూ సందిగ్ధావస్థలో పడిన వారు పూనా డివిజన్‌లో 7000 మంది పున్నారు వీరంతా రు. 37 కోట్ల ఆస్తి బయటపెట్టేందుకు పుణ్య కాలం గడువు ముందుకుగా పూనాలోని అదాయపు పన్ను శాఖ నిబ్బంది రాత్రి నిర్విరామంగా పని చేశారు. ఈ డివిజన్‌లోని 12 ఆఫీసులకు 11000 మంది అక్టోబర్ 3 డిసెంబర్ 31 మధ్య వచ్చారు మొత్తం రు. 64 కోట్లు బయటపెట్టారు.

సంపద, ఆదాయం ప్రకటించబడినట్లు ఆదాయపు పన్ను శాఖ ప్రతినిధి తెలిపారు.

గడువు ముగిసేటప్పటికి 5.320 మంది బచ్చికంగా గుప్త సంపదను తెలియచేశారు. రు 18.15 కోట్ల గుప్త ఆదాయానికి సంబంధించి 4600 డిక్లరేషన్లు, రు. 45.5 కోట్లకు సంబంధించి 5720 డిక్లరేషన్‌లు వచ్చాయన్నారు

రాష్ట్రంలోని దూరప్రాంతాలనుండి డిక్లరేషన్లు చేయాలనుకున్న వారు టెలిగ్రామ్‌లద్వారా, టెలిఫోన్‌లద్వారా ఆదాయం తెలియచేయాలనుకుంటున్నామని తెలిపారు. తుది గడువు ముగిసిన కొద్ది సేపటి తర్వాత డిక్లరేషన్‌లు స్వీకరించటాన్ని ఆదాయపు పన్ను కార్యాలయం నిలిపివేసింది.

బ్రాన్పూర్‌లో రు. 24 కోట్లు

కాన్పూర్‌లో 7727 మంది రు 24.25 వేల ఆస్తి, ఆదాయాన్ని వెల్లడించారు.

1975 లో గనిప్రమాదాల్లో 588 మంది మృతి

ధన్‌బాద్ సమీపంలోని బొగ్గు గనులలో జరిగిన ప్రమాదంతోకలుపుకుని 1975 సం॥లో గనిప్రమాదాల్లో మొత్తం 588 మంది మరణించారు. గత 40 సంవత్సరాలలో ఇంతమంది ఎప్పుడూ మరణించలేదు

బొగ్గు గనులలో ప్రమాదంగత 50 సంవత్సరాలలో ప్రమాదం మొత్తం మీద జరిగిన పెద్దగని ప్రమాదాలలో మూడవదని అనధికార వర్గాలు తెలిపారు

బొగ్గు గనుల కార్మికులు తమకి ఒకటినడే అవకాశం లేదన్నారు

భారతీయ గనులలో ప్రమాదాల సంఖ్య అభివృద్ధి చెందిన దేశాలలో జరుగుతున్న వాటిలా వుంటున్నాయని వారు అన్నారు

ప్రేలుడువల్ల పైకప్పు కూలిపోవడం, తదితర గని ప్రమాదాలు జరగటం ఎక్కువ గనులు నీళ్ళలో మునిగిపోవటం చాలావరకు జరుగుతాయి

1930 నుండి జరిగిన పెద్దగని ప్రమాదాలలో మొత్తం 1371 మంది మరణించారు తత్ప్రమాదాలలో బదుప్రేలుడులవల్ల, మూడు మునిగిపోవటం వల్ల సంభవించాయి

1906 లో బ్రిటిష్ కాలనీ మునిగి చిక్కుకుపోయినవారిలో 11 మంది 18 రోజుల తర్వాత బ్రతికి బయటకు రాగలిగారు అది చాల అపూర్వ సంఘటన అని అటువంటి ప్రమాదాలనుండి బయటపడడం కష్టమని చెబుతున్నారు

మా రాష్ట్రంలో ప్రేలుడుతో పల్లి పడ్డిన మంది చనిపోయారు

ఆ సంవత్సరం చనిపోయిన వారి సంఖ్య 867 వరకు వున్నదని అధికార లెక్కలు తెలియచేస్తున్నాయి 1904 లో మధ్య ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగి 74 మంది సజీవ సమాధులయ్యారు

హెడ్‌మాస్టర్ల ఎక్కౌంటుంటెన్సు

మార్చి 9, 10 తేదీల్లో

హైదరాబాద్, జనవరి 2

స్థానిక సంస్థల ఎయిడెడ్, ప్రయివేటు మేనేజిమెంట్ పాఠశాలల హెడ్‌మాస్టర్ల ఎక్కౌంటు టెస్టు 1976 మార్చి 9, 10 తేదీలలో జరుగుతుందని ప్రత్యేక పరీక్షల నిర్వహణాధికారి ప్రకటించారు.

పరీక్షఫీజు జనవరి 20 తేదీలోగా చెల్లించాలని, ఒక రూపాయి ఫైన్ ఫీజుతో జనవరి 23 లోపల చెల్లించాల్సివుంది

దరఖాస్తులు తమ పై అధికారులద్వారా జనవరి 7 వ తేదీలోగా కమిషనర్ ఫర్ గవర్నమెంటు ఎగ్జామినేషన్స్, హైదరాబాద్‌కు పంపవలసివుంది

డిటెన్షన్‌లో వున్న లెజిస్లేటర్లకు ప్రయాణ సౌకర్యం

హైదరాబాద్, జనవరి 2

అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు కాబడిన రాష్ట్ర లెజిస్లేచర్ సభ్యులు లేదా పార్లమెంట్ సభ్యులు ఎప్పుడైనా రైలులో ప్రయాణం చేయాల్సి వస్తే ముందే తరగతిలో తీసుకు వెళ్ళాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిసెంబరు 29 వ తేదీన జారీచేసిన అసాధారణ గెజెట్ ద్వారా తెలియచేశారు

మహిళా సంవత్సర ముగింపు కార్యక్రమాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 2

అంతర్జాతీయమహిళాసంవత్సరంముగింపు సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో, లైన్స్‌క్లబ్‌లో, మంటిసోరి కళాశాలలో జరిగిన కార్యక్రమాలు జరిగాయి

మాంటిసోరి కళాశాల కార్యక్రమాలకు కొత్తా జిల్లా అభివృద్ధిబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి వి. జయప్రద ప్రధాన అతిథిగా హాజరయ్యారు.

మహిళలు విద్యావ్యాప్తికి కృషి చేయాలని అమె విజ్ఞప్తి చేశారు

నిర్దిష్ట లక్ష్యాలతో, క్రమశిక్షణతో, విద్యార్థినులు సమాజానికి సేవ చేయాలని అమె కోరారు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు కళాశాలలో బి. కామ్, విద్యార్థినులు డైనమిక్ పద్ధతిలో నెట్టుకొనటానికి సౌకర్యం ఏర్పాటు చేయబడింది శ్రీమతి జయప్రద దీనిని ప్రారంభించారు. ఎమ్మార్ వి యల్. కుమారి స్వాగతం చెప్పారు. కుమారి జి. సావిత్రి వందనసమర్పణ చేశారు

లయన్ లేడీస్ యూనిటీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సమావేశానికి శ్రీ కె. రామారావు అధ్యక్షత వహించారు. లేడీస్ క్లబ్బు అధ్యక్షురాలు డాక్టర్ డి ఎస్ మనోరమ స్వాగతం చెప్పారు. లైన్స్‌క్లబ్బు కార్యదర్శి శ్రీ యస్. పి. అవి విలేర్ మహిళా సంవత్సర ప్రాముఖ్యతను వివరించారు కొత్తాజిల్లా అభివృద్ధిబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి జయప్రద ఎస్సంగించారు

మున్సిపల్ స్టేడియం గ్రౌండ్స్‌లో భారత మహిళామండలి మరో 16 మహిళా సంస్థల ఆధ్వర్యాన కనీవి కార్యక్రమాలు దాదాపు మూడు గంటలపాటు జరిగాయి. శ్రీమతి వసంతా సంతానం ప్రధాన అతిథిగా హాజరయ్యారు శ్రీమతి నిర్మలాదేవి లక్ష్మీ ప్రతిభారు. శ్రీమతి కోకా లక్ష్మీబాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీమతి పద్మావతి స్వాగతం చెప్పారు. శ్రీమతి రాజ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు

ప్రభుత్వ కళాశాల, మారిస్టెల్లా, మాంటిసోరి విద్యార్థినులు వివిధ సంస్థల మహిళలు కనీవి కార్యక్రమంలో పాల్గొన్నారు వందన అది సమర్పణ అనంతరం, కార్యక్రమాలు కొలంచారు.

కేరళ దేవాలయాల్లో కుడ్య చిత్రాల రక్షణ

కొచ్చిన్, జనవరి 2

భారత పురావస్తు పరిశోధనశాఖ కొచ్చిన్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు కలసి కొన్ని దేవాలయాల్లో అత్యంత అలనాటి వర్ణ చిత్రాలను, కుడ్య చిత్రాలు, దారు శిల్పాలను భద్రపరుస్తుందని ఆశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ యం ఎస్ దేశపాండే నేడిక్కడ తెలిపారు.

మూడు రోజులపాటు కేరళలో పర్యటించిన శ్రీ దేశపాండే యు. యస్. ఐ విలేకరితో మాట్లాడుతూ ఇందుకు దేవస్థానం బోర్డు అంగీకరించి దని, మొదటిసారిగా ప్రచారం లోని పడుకుంటే దేవాలయాన్ని ఇందుకు వినియోగించడం జరుగుతుందని తెల్పారు

1972 లో జరిగిన అగ్నిప్రమాదంలో ఈ దేవాలయం ఉత్తరభాగం పాక్షికంగా ధ్వంసమైందని, అందులో కొన్ని చిత్రాలు దేవాలయ పునరుద్ధరణ జరిగిన తరువాత కూడా తిరిగి గీయబడలేదని ఆయన అన్నారు.

ట్రిచూర్ జిల్లా ఎరెనెలుమైలో దేవాలయాలకు సంబంధించిన అట్టి మ్యూజియంను నెలకొల్పుటకు దేవస్థానం బోర్డు అర్థిక సహాయం చేయబడుతుందని ఆయన తెల్పారు

శ్రీ దేశపాండేతో చర్చలు జరపిన కొచ్చిన్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ కె. రామస్వామి కేరళలో దాదాపు 40 దేవాలయాల అమూల్య వర్ణచిత్రాలు ప్రత్యేక రక్షణ కావాల్సివుందని అన్నారు

క్రీడారంగం

అంతర్జాతీయ హాకీ పోటీల్లో బెల్జియంపై భారత్ గెలుపు

మద్రాసు, జనవరి 1

రెనేప్రాంక్ ట్రాఫీ అంతర్జాతీయ హాకీ పోటీలో "పూల్ ఎ"లో భారతజట్టు బెల్జియంను 2-1 స్కోరుతో ఓడించింది

ఆట మొదటి అర్ధభాగంలోనే భారతజట్టులోని గోవిందా ఒక గోలు చేయగా ఆలోక్ కుమార్ మరో గోలు చేశారు

ఆట చివరి నిమిషాలలో బెల్జియం ఒక గోలు చేసింది

'పూల్ బి'లో స్పెయిన్, కీన్యా జట్ల మధ్య జరిగిన పోటీ 2-2 స్కోరుతో డ్రాగా ముగిసింది

కీన్యా జట్టులోని సర్‌పాల్‌సింగ్ రెండు గోల్స్ చేశాడు

భారత జట్టు మొత్తం రెండు మ్యాచ్‌లలో నాలుగు పాయింటు లభించాయి పోయిన వారంనాడు భారత జట్టు సింగపూర్ జట్టును 5-0 స్కోరుతో ఓడించిన విషయం పాఠకులకు విదితమే 'పూల్ ఎ'లో భారతీ ఆధిక్యతలో వుంది "పూల్ బి"లో 3 పాయింట్లతో స్పెయిన్ జర్మనీ ఆధిక్యతలో వుంది

వర్షంవల్ల మహిళల హాకీ పోటీకి అంతరాయం

బెంగళూరు ట్రోఫీ అంతర్జాతీయ మహిళా హాకీ పోటీలో ఎస్సిఎ జర్మనీ, నైజీరియాలమధ్య పోటీ వర్షంవల్ల అర్ధంతరంగా నిలిపివేశారు.

ఆ సమయానికి ఏ జట్టు గోలు చేయలేదు.

కృష్ణాజిల్లా టెన్నిస్ పోటీలు

విజయవాడ, జనవరి 1

స్థానిక మునిసిపల్ స్టేడియంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో కృష్ణాజిల్లా టెన్నిస్ పోటీలు నిర్వహించాలని జిల్లా క్రీడామండలి నిర్ణయించింది

ఈనెల 9 వ తేదీ లోగా ఎంట్రీలను కార్యదర్శి జిల్లా క్రీడామండలి, మునిసిపల్ స్టేడియం, విజయవాడ-10 కి సంపాలని జిల్లామండలి కార్యదర్శి శ్రీ ఎం.సి హెచ్. పున్నయ్యచౌదరి ఒక ప్రకటనలో తెలుపుతూ

10 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు క్రీడాకారులంతా స్టేడియంలోని కోర్టు వద్ద వుండాలని ఆయన కోరారు.

"గుంటూరుశ్రీ"గా రమేష్‌బాబు, ఉత్తమ లిఫ్టరుగా నరసింహారావు

తెనాలి, జనవరి 1

తెనాలిలో గతనెల 28వ తేదీన గుంటూరు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్, శరీరసౌష్ఠవ పోటీలు లియోక్లబ్ చెందిన శ్రీ సి. రామారావు ఆధ్వర్యాన జరిగాయి.

ఈ పోటీలలో "గుంటూరు శ్రీగా" శ్రీ సి హెచ్. రమేష్‌బాబు, ఉత్తమ లిఫ్టర్‌గా నరసింహారావు ఎన్నికయ్యారు

పోటీల ఫలితాలు క్రింది విధంగా వున్నాయి

పేపర్ వెయిట్ : 1. టి నరసింహారావు (132.5 కిలోలు) 2. ఎస్ ఎల్. ఎస్. ఆచారి (112.5) 3. ఎస్ జె స్టాలిన్ (10.5)

డైవెయిట్ : 1 ఎ. వెంకటరావు (112.5) 2. ఎస్. వెంకటేశ్వర్లు (120) 3. వి సుబ్రహ్మణ్యం (117.5)

బాంటమ్ : సి హెచ్. సాంబశివరావు (120) 2 అబ్దుల్ హమీద్‌ఖాన్ (117.5) 3. కె శివసత్యనారాయణ (100)

ఫెదర్ : 1 వై కిశోర్ (157.5) 2. టి ఎస్. కుమార్ (102.5)

లైట్ : ఎస్. లక్ష్మయ్య (155) 2 గోపీ సింగ్, (135) 3. వై. జనార్దన్‌రావు (130)

మిడిల్ : 1. కె లక్ష్మీనారాయణ (175) 2 ఆర్ సీతారామాంజనేయులు (175

లైట్ హెవీ : 1. సంతులాల్ (145) 2 రత్నకుమార్ చౌదరి (107.5)

హెవీ : 1. ఎం. ఆర్. కె రెడ్డి (97.5)

శరీర సౌష్ఠవము :

షార్ట్‌గ్రూప్ : 1 వి. రామకోటేశ్వరరావు (4) ఎం

భూసంస్కరణల ట్రిబ్యునల్ ఆఫీసులలో నత్తనడక

(విశాలాంధ్ర విలేకరి)

నర్సాపురం, జనవరి 1

ప. గో జిల్లా నర్సాపురం డివిజనల్ భూసంస్కరణల ఆఫీసులో ఇటీవలి వరకు మొత్తం 700 డిక్లరేషన్లు పరిశీలన చేపట్టి తీర్పు ఇవ్వబడింది దీనిపైన నర్సాపురం తాలూకాలో యే 147 87 టు, భీమవరం తాలూకాలో యే 732 91 టు, మొత్తం యే 880 70 టలో మెరక యే 382-07 టు, ఎల్లం యే. 498-71 టు మిగులు భూమి తేలింది

పరిశీలించి మిగులు తేల్చిన ఈ భూముల తాలూకు డిక్లరేషన్‌దారులు జిల్లా కోర్టులో అప్పీలు చేస్తున్నందువలన తిరిగి అవి పెండింగులో వున్నాయి

భూ వివాదాలు తలెత్తకుండా రాజ్యాంగం 9 వ షెడ్యూలులో ఈ అంశాన్ని చేర్చి నప్పటికీ, అప్పీళ్ళ తతంగంతో భూమి స్వాధీన కార్యక్రమం ఆవ్యం అవుతున్నది.

నర్సాపురం - భీమవరం తాలూకాలకు చెందిన ఈ డివిజనల్ ఆఫీసులో మూడు రోజులు నర్సాపురంలోను, మూడు రోజులు భీమవరంలోను విచారణ జరుపుతున్నారు.

అదనపు కోర్టులు ఏర్పాటు చేయాలని, దానితోపాటు అదనపు సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలని, జుడీషియల్ అనుభవంకల గుమాస్తాలను ఏర్పాటు చేయాలని, పరిశీలకులు తాని స్తున్నారు.

1971 తర్వాత జరిగిన యావత్తు లావాదేవీలు తప్పనిసరిగా కాలపట్టంలో స్పష్టంగా వున్నప్పటికీ దిగువ ట్రిబ్యునళ్ళ తీర్పుపై జిల్లా కోర్టులో అప్పీలు చేయడం అనేది పెద్ద అవరోధంగా వున్నది

క్రింద కోర్టులో డిక్లరేషన్‌పై తీర్పు ఇచ్చిన తర్వాత ఆ తీర్పు ఏడు నకళ్ళు పైపు చేయాలి ఆ డిక్లరేషన్‌దారు అప్పీలు చేస్తే, మరో మూడు నకళ్ళు పైపుచేయాలి. కాగా ఈ అప్పీలులకు తెల కాగితాలుగాని, కార్బన్‌లుకాని నిష్ప్రయోజనం లేదని, మేజస్ట్రేటు కోర్టు అనుభవంగల గుమాస్తాకూడా ఏర్పాటు కాలేదని తెలుస్తోంది

ట్రిబ్యునళ్ళ పని విధానాన్ని మెరుగు పర్చవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఐదెకరాల లోపు భూమిపై లెవీ, సెస్సులను తగ్గించాలి

గొడవర్రు రైతుల విజ్ఞప్తి

గోడవర్రు, జనవరి 1

ఇరు ఎకరాలలోపు భూమి వున్నవారికి లెవీ, సెస్సులను తగ్గించాలని, గుంటూరు ఛానల్ ఏరియాలోని ప్రతి మిరప సంటలకు గుంటూరు ఛానల్ ద్వారా నీటిని సప్లయ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల గుంటూరు తాలూకా గోడవర్రు గ్రామంలో జరిగిన రైతుల జనరల్ బాడీ సమావేశం తీర్మానించింది.

సమావేశానికి శ్రీ మద్దినేని సత్యనారాయణ అధ్యక్షత వహించారు

గుంటూరు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ తాపిరెడ్డి మల్లికార్జునరావు మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి వివరించుతూ, సమస్యల పరిష్కారానికై రైతు సంఘంలో చేరి ఐక్యంగా పోరాడాలని కోరారు

సమావేశంలో శ్రీ తొన్నుల శేషారెడ్డి కూడా మాట్లాడారు

సమావేశానికి 100 మంది రైతులు హాజరయ్యారు.

ఎ.ఐ.టి.ఇ.ఇ.యు మూడవ తరగతి మహాసభలు

భీమవరం బ్రాంచి

భీమవరం జనవరి 1

ఉద్యోగుల గృహవసతికి పి అండ్ టి స్టాఫ్‌క్వార్టర్లు నిర్మించాలని, టెలిఫోన్ వాడికందార్లకు అదనపు సేవలు చేయుటకు, వుద్యోగుల సంక్షేమం కొరకు పెండనే "టెలిఫోన్ భవనం" నిర్మించాలని ఈనెల 21, 22 తేదీలలో జరిగిన ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ మూడవ తరగతి, లైన్‌స్టాఫ్ వర్కర్ల తరగతి భీమవరం బ్రాంచి సంయుక్త మహాసభలో ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

బ్రాంచి కార్యదర్శులు శ్రీడి మల్లికార్జునరావు శ్రీ యస్ నాగేశ్వరావు ప్రవేశపెట్టిన వార్షిక నివేదికలు, జమాఖర్చుల పట్టికను సభలో ఆమోదించారు

ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ మూడవ తరగతి భీమవరం బ్రాంచి నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ నూకల రామానుజరావును, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. సత్యయ్య శ్రీ మల్లికార్జునరావు శ్రీ వి. వెంకన్నలను, కార్యదర్శిగా శ్రీ వి అరికె రెడ్డిని, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు యం యస్ ఆర్ వి హెచ్. మూర్తి ఆర్. కృష్ణమూర్తులను, కోశాధికారిగా కె అంజనేయులును, సహాయకోశాధికారిగా బి కొండలరావును నిర్మాణ కార్యదర్శిగా శ్రీ టి సత్యనారాయణను, అడిటర్‌గా శ్రీ యస్ గంగరాజును, మరో 7 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

లైన్‌స్టాఫ్ నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ కె ఏసుబాబును, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. మల్లికార్జునరావు, శ్రీ. వి దేవి బాబును, కార్యదర్శిగా శ్రీ యం వెంకటరావును, సహాయ కార్యదర్శులుగా శ్రీ కె జ్ఞానరాజు, శ్రీ వి గంగారావులను, కోశాధికారిగా శ్రీ వి అగస్టీన్‌ను, సహాయ కోశాధికారిగా శ్రీ వి మహేశ్వరరావును, అడిటరుగా శ్రీ కె కనకలింగేశ్వరరావును మరో 4 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

అనంతరం శ్రీ నూకల రామానుజరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

రాజమండి డివిజనల్ టెలిఫోన్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ టి. వి రెడ్డి యాదార్థులు ఆంధ్రనర్సింగ్ టెలిఫోన్ గ్రామీణుల నాయకులు శ్రీ వి సూర్యనారాయణ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిలో ఉద్యోగుల బాధ్యతలను గురించి వివరించారు.

బాలకాలం టెలిఫోను ట్రాఫిక్ సంఘములో సభ్యులుగా ఉన్నవారందరూ తిరిగి మాతృసంస్థలో ఈ మహాసభరోజున చేరి తమ పూర్తి తోడ్పాటును తెలియజేశారు.

బ్రాంచి కార్యదర్శి శ్రీ వి అర్. కె రెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

రాష్ట్రేతర ప్రాంతంలోని తెలుగు పాఠశాలలకు రు. 10 లక్షలు మంజూరు

శ్రీ మండలి వెల్లడి

బెంగుళూర్, జనవరి 1

ఇటీవల కలకత్తా పశ్చిమంలోగల వంగనిధి పైత్రమరీ స్కూల్ వార్షికోత్సవం జరిగింది.

పాఠశాలవార్షికలు అభినయిస్తూ పాడిన మా తెలుగుతల్లికి మల్లెపూదండ ప్రార్థన గీతంతో సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

వార్షికోత్సవ సభకు శ్రీ అహ్మద్ హుస్సేన్ మండల్ (యం పి) అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు

పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి శ్రీ మృత్యుంజయ్ ముఖర్జీ, శ్రీ మృగేన్ ముఖర్జీ ఎం ఎల్ ఎ, శ్రీ పి హెచ్. భూషణరావు వేదిక నలంకరించారు.

కార్యదర్శి శ్రీ కె ఏ ఆర్. కె. మూర్తి వార్షిక నివేదికను చదివారు.

వారాల వ్యవస్థాపకులు శ్రీ వి ఎస్ రావు మాట్లాడుతూ ఈ స్కూలు కొత్త భవనాలకుగాను 5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, దీనిలో కొంత తిరుపతి-తిరుమల దేవస్థానం యివ్వటానికి అంగీకరించిందని మిగిలిన భాగాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రాంటుగా ఇవ్వాలని కోరారు.

శ్రీ మృగేన్ ముఖర్జీ, శ్రీ పి భూషణరావు ప్రసంగించారు.

శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ వెలుపల నున్న తెలుగు పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు కేటాయించిందని, యీ పాఠశాలకుకూడ ప్రభుత్వం కొంత గ్రాంటు కిస్తుందని హామీ ఇచ్చారు.

తిరుపతి, తిరుమల దేవస్థానం సమాచార కేంద్రాన్ని కలకత్తాలో స్థాపించటానికి ప్రయత్నిస్తామన్నారు.

శ్రీ అహ్మద్ హుస్సేన్ వార్షిక పంచికను ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రికి, పశ్చిమబెంగాల్ విద్యాశాఖ మంత్రి శాలువ కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా శ్రీ ముద్దంశెట్టి రచించిన "చిగురించిన జీవితం" నవలను శ్రీ ఎన్. వి. కృష్ణారావుకు అంకిత మిచ్చారు. రచయిత శ్రీ వెంకటేశ్వరరావును మంత్రివర్యులు సత్కరించారు.

అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతు లందజేశారు.

బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది.

ఏటికి పాముల వ్యాధి నివారణకార్యక్రమం ప్రారంభం

కాకినాడ లో

కాకినాడ, జనవరి 1

కాకినాడ గ్రామీణ వైద్యశాఖ కేంద్రంలో ఈ నెల 18 వ తేదీన లేగదూడలకు సంభవించిన ఏటికి పాముల వ్యాధి నివారణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని విజయవాడ సాంద్ర పశువ్యాధి నివారణ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ యస్. యస్. కృష్ణమూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ శ్రీ చింతా శేషగిరిరావు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డైరెక్టర్ డా॥ఎస్ ఎస్.కృష్ణమూర్తి ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను సభలో వివరించారు

స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం శీతారామయ్య, డాక్టర్ వై నారాయణమూర్తి, డాక్టర్ వి నాగభూషణ, భవనం దాత శ్రీ రెడ్డి లక్ష్మయ్య ప్రసంగించారు

డాక్టర్ జె రాధాకృష్ణమూర్తి, శ్రీ ఎస్. వీరబ్రహ్మం యీ కార్యక్రమ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేశారు.

డాక్టర్ డి ప్రసాద్ వందన సమర్పణతో సభ ముగిసింది

పెనుగొండలో ఇస్కస్ వార్షిక మహాసభ

పెనుగొండ, జనవరి 1

తణుకు తాలూకా పెనుగొండలో భారత సోవియట్ సాంస్కృతిక సంఘం వార్షిక మహాసభ ఇటీవల కొల్లి వెంకట్రామయ్య గారల్ హైస్కూలులో శ్రీ దేగల సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఎస్. ఎ శ్రీ పంకా సత్యనారాయణ సభను ప్రారంభిస్తూ "భారత దేశానికి సోవియట్‌రష్యా చేస్తున్న అమూల్యమైన సహాయ సహకారాలను సోదాహరణంగా వివరిస్తూ ఇస్కస్‌ను గ్రామ గ్రామానికి విస్తరింప జేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని, భారతదేశాన్ని ఆసియాలో ఆదుకొన్న విజయమైన మిత్రదేశం సోవియట్ రష్యాయేనని అనేక సందర్భాలలో రుజువైనదనీ, భారతదేశ ఆర్థికాభివృద్ధికి రివ్యా చేస్తున్న సహకారం, శ్లాఘనీయమన్నారు

పెనుగొండ వాసవీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి ఎం ఎ, కమ్యూనిస్టునాయకులు శ్రీ అంటికట్ల సోమేశ్వరరావు, శ్రీ జి తమ్మయ్య ఎం ఎ శ్రీ వి నరసింహోపాధ్యాయులు ఎం ఎ, శ్రీ వి. వీరరాజు, ఎం ఎ బి యిడి. శ్రీ షేక్ మీరా ఖాన్ లు ప్రసంగిస్తూ భారత-సోవియట్ మైత్రి మరింత బలోపేతం కావాలని కాంక్షించారు.

అనంతరం నూతన కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కె యస్.రాజు యం.బి బి యస్ సు, అధ్యక్షులుగా శ్రీ దేగల సూర్యనారాయణను, ఉపాధ్యక్షులుగా శ్రీ కొండముది శ్రీ రామచంద్రమూర్తి శ్రీ జి తమ్మయ్య ఎం. ఎ శ్రీ పిలి వెంకట సుబ్బయ్య శ్రీ ఆమి అప్పారావు లను, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి నరసింహోపాధ్యాయులు ఎం ఏ సహాయకార్యదర్శులుగా శ్రీ అరటికట్ల బోసేశ్వరరావు శ్రీ అర్. యస్. యస్. మోహన్‌రావు వి. యస్ సి. బియిడి, శ్రీ శ్రీనివాస చక్రవర్తి ఎం ఎ, శ్రీ కె రాం మోహనరావు బి కామ్. బి.యిడ్‌లను ఇంకా కొంత మందిని కార్యవర్గ సభ్యులుగా యెన్నుకొన్నారు.

'జనోపకారి' పత్రిక కార్యాలయం ప్రారంభోత్సవం

రావులి, జనవరి 1

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ బాబ్బంశ్రీరామమూర్తి డిసెంబరు 25 వ తేదీన కావలిలోని "జనోపకారి" పత్రికా కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వి. వి. నరసింహోపాధ్యాయులు 'జనోపకారి' పత్రిక యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు,

పత్రిక ఎడిటర్ శ్రీ జస్టాన్ పత్రికా నిర్వాహణలో వున్న కష్టాలను వివరించుతూ మంత్రి 'జనోపకారి' కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసినందుకు కృతజ్ఞతను తెలియజేశారు.

'శోభ' వారపత్రిక ప్రారంభోత్సవం

తిరుపతి, జనవరి 1

తిరుపతి 'శోభ' వారపత్రికకు శ్రీ వేంకటేశ్వర కళావిద్యాలయ వుపాధ్యక్షులు శ్రీ కె పచ్చిదానందమూర్తి ప్రారంభోత్సవం చేశారు ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ పత్రికల నిర్వాహకులు సంఘ శ్రేయస్సుకు కృషి చేయాలని చెప్పారు అన్నారు సంఘాధ్యక్షులు శ్రీయస్ వరదాచారి అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ బండి గోపాలరెడ్డి పత్రికా నిర్వాహణలో పాటక బాధకాలను వివరించారు కళావిద్యాలయంలో జర్నలిజం శాఖ నెలకొల్పాలని సూచించారు. పెద్ద పత్రికలు ప్రజలదృష్టిని ప్రజల సమస్యలనుంచి మళ్ళించుట ద్వారా దోపిడి వర్గాలను కాపాడుతున్నాయని చెప్పారు

శ్రీ అరుణాచలం శోభకు శుభాకాంక్షలు అందజేస్తూ వద్యాలు చదివారు

(వి. వి)

పోరంకి రజకసేవా సంఘం ఎన్నికలు

పోరంకి జనవరి 1

విజయవాడ తాలూకా పోరంకి గ్రామ రజకసేవా సంఘం సర్వసభ్య సమావేశం పోరంకి ఆన్సరీ ప్రైమరీ స్కూలు ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రజకసేవా సంఘాధ్యక్షులు శ్రీ మల్లంపల్లి దుర్గారావు అధ్యక్షతన జరిగింది

పోరంకి గ్రామములో రజకవృత్తికి అనుకూలంగా చెరువు లేనందున రజకవృత్తిదారులకు ఒక మంచినీటి చెరువును, చెరువు చుట్టూబట్టలు ఆరబెట్టుకొనుటకు ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా పోరంకి సర్పంచ్‌కు, గ్రామ పెద్దలను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

గ్రామ సర్పంచ్ శ్రీ చెనుమోలు రంగయ్య గ్రామ మున్సిఫ్ శ్రీ కొప్పర్తి సుబ్బారావు, గ్రామపెద్దలు శ్రీ పండిమనేని కొండయ్య, శ్రీ తోటకూర శేషగిరిరావు, తాయా కా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తాతినేని కొండయ్య ఎఐటియుసి రజక సహకార సంఘాధ్యక్షులు శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి, శ్రీ నిన్న కొండ వెంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు

నూతన కార్యవర్గానికి ప్రసిడెంటుగా శ్రీ నరందాసు మల్లికార్జునరావును, వైస్ ప్రసిడెంటుగా శ్రీ జి బలరామమూర్తిని, కార్యదర్శిగా శ్రీ కంపర్ల గోపాలరావును, కోశాధికారిగా శ్రీ దొడ్డెన సరందాసయ్యను మరో 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు శ్రీ కంపర్ల గోపాలరావు వందన సమర్పణతో సభ ముగిసింది

180 ఎకరాల భూమి ఆక్రమణ : దేవరగోపవరంలో

తాడేపల్లిగూడెం, జనవరి 1

తాడేపల్లిగూడెం తాలూకా దేవరగోపవరం గ్రామంలో వ్యవసాయ కార్మికులు ఇతర పేదలు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 180 ఎకరాల భూమిని ఆక్రమించారు

ఈ భూమి గతంలో చిన్నవింధ్రకోలను సొసైటీ పేరటో వుండేది ప్రభుత్వం ప్రస్తుతం ఈ సొసైటీని రద్దు చేసింది. పూర్వం నుండి ఈ భూమిని సాగుచేసుకుంటున్న పేదలే ఈ భూమిని ఆక్రమించారు

పేదలు అత్యంత ఉత్సాహంతో నినాదాలు చేసుకుంటూ వెళ్ళి ఈ భూమిలో వున్న "తూడు" తువ్వలను నరికివేసి సాగుకు యోగ్యం చేశారు ఈ కార్యక్రమానికి శ్రీయుతులు వద్దిరాల సుబ్బారావు ఉద్దంరాజు రామకృష్ణంరాజు నాయకత్వం వహించారు

దిక్కులేని శవం

తాడేపల్లిగూడెం ప్రకాశం బురిసివర్ మార్కెట్ వద్దగల ఓవర్‌బ్రిడ్జి క్రింద ఒక శవం దిక్కులేకుండా గత రెండురోజులుగా పడివుంది.

కాషాయవస్త్రాలు దరించివున్న మరణించిన వ్యక్తి వయసు 60 సంవత్సరాలు వుంటుందని భావించబడుతున్నది.

9 మాసాలుగా జీతాలురాని ఉపాధ్యాయులు

కొరిశపాడు, జనవరి 1

ప్రకాశంజిల్లా, అద్దంకి తాలూకా కొరిశపాడు గ్రామంలోని శ్రీ దగ్గుపాటి రామకృష్ణారెడ్డి హైస్కూల్‌లో గత 9 మాసాలనుండి జీతాలురాక ఉపాధ్యాయులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

ఈ విషయంపై హైస్కూల్ కమిటీ ప్రసిడెంటుకు విద్యాశాఖాధికారులకు తెలుపుకొన్నా, ఇంతవరకు పరిష్కరించక పోవటంవల్ల ఉపాధ్యాయులు విచారం వ్యక్తంచేస్తున్నారు

మల్లంపల్లిలో రు. 50 లు నిధి

మల్లంపల్లి, జనవరి 1

కృష్ణాజిల్లా, దివిసీమలోని మల్లంపల్లి గ్రామంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘమువారికి, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు 30 మంది కలసి 1½ యం॥ పొలం వరికోతకోసి వచ్చిన రు 50 లను విమర్శించారు.

ఈ కార్యక్రమానికి శ్రీయుతులు నాగబాబురావు, రాజులపాటి వెంకటేశ్వరరావు గొరిపర్తి వెంకటసారథిరావు, గొరిపర్తి నాగేంద్రరావులు నాయకత్వం వహించారు,

ఈదుమూడిలో పాలసేకరణ కేంద్రం ప్రారంభం

ఈదుమూడి, జనవరి 1

ప్రకాశంజిల్లా, అద్దంకి తాలూకా ఈదుమూడి గ్రామంలో పాలసేకరణ కేంద్రానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పోతుల చెంచయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యశాఖాధికారి 60 పశువులకు, 40 లేగదూడలకు, 4 ఆబోతులకు సలిపురుగు జబ్బుకుగాను వైద్యం చేశారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ పోతుల చెంచయ్య, శ్రీ యస్. శ్రీనివాసరావు, శ్రీ వి. రామలింగారెడ్డి తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమాన్ని స్థానిక యువజన సమాఖ్యవారు నిర్వహించారు.

200 లేగదూడలకు వ్యాధినివారణ కార్యక్రమం

హనుమాన్ జంక్షన్ లో

హనుమాన్ జంక్షన్, జనవరి 1

హనుమాన్ జంక్షన్, ఎడగణాభివృద్ధి కేంద్రం తిరిగివస్తలోవున్న దృష్ట్యా నూతన భవనం నిర్మాణం కొరకు స్థానిక పెద్దలతో ఒక కమిటీని ఏర్పరుచుకొన్నారు

విజయవాడ సాంద్ర పశుగణాభివృద్ధి ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తికి పశువుల సంతకుదగ్గర లోనున్న సుమారు రు 50 వేలు ఖరీదు చేసే 32 సెంట్ల భూమిని చూపించారు

ఈ గ్రామంలో 200 లేగదూడలకు డీవర్మింగ్ చేయబడింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో డాక్టర్ జి రాధాకృష్ణమూర్తి డాక్టర్ వై నారాయణమూర్తి ప్రసంగించారు

శ్రీ మోహన్‌బాబు వందన సమర్పణతో సభ ముగిసింది

రూ. 2,80000 ల విలువచేసే రుణ పత్రాల స్వాధీనం

వేములపూడిలో

నందిగామ, జనవరి 1

విజయవర్మం జిల్లా నందిగామ తాలూకా వేములపూడి గ్రామంలో వడీ వ్యాపారాన్తుడైన శ్రీ పద్మనాభుని వెంకట శోశారావు అంటిపై ఎకానుమ్లం ఎక్సైజ్ అండ్ ఇన్‌కమ్‌టాక్సు అధికారు దాడి జరిపి 25 వేల రూపాయల నగదు సుమారు నాలుగు కేజీల బంగారం, రెండు లక్షల ఎనభై వేల రూపాయల విలువ చేసే ప్రామిసరీ నోట్లను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

మానవహక్కుల దినోత్సవం

విజయవాడ, జనవరి 1

స్థానిక ఎస్. వి. ఆర్ కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హ్యూమానిటీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన మానవహక్కులదినాన్ని పాటించడానికి ఇటీవల ఒక సమావేశం ఏర్పాటుచేశారు.

అధ్యక్ష శాస్త్రివన్యాసకులు శ్రీ వి. ఎస్. ప్రకాశరావు సభకు అధ్యక్షత వహించారు. చారిత్రకోపన్యాసకులు శ్రీ ఎస్. సి లక్ష్మణాచారి గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ సాధించిన ప్రగతిని సాకల్యంగా వివరించారు. వాణిజ్య శాస్త్రోపన్యాసకులు శ్రీ పి రాజేశ్వరరావు మానవహక్కుల దినాన్ని పాటించడంలో గల ఔచిత్యాన్ని వివరించారు. కళాశాల విద్యార్థులు కుమారి జి సత్యవాణి, శ్రీ కె శ్రీనివాసాచార్యులు, శ్రీ ఎ. శ్రీహరిరావు ప్రసంగించారు. అధ్యక్షత వహించిన శ్రీ వి ఎస్. ప్రకాశరావు ప్రసంగిస్తూ అభ్యుదయ కార్యక్రమాలు అమలుజరపటంలో ముఖ్యమంత్రికి గల దక్షతను కొనియాడారు.

రాపూరులో కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

నెల్లూరు, జనవరి 1

నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 5 వ బ్రాంచిని రాపూరులో గతనెల 27 వ తేదీన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యదర్శి శ్రీ యం వి. కృష్ణారెడ్డి ప్రారంభించారు.

జిల్లాలోని సహకార సొసైటీల ద్వారా 280 లక్షల రూపాయల వ్యవసాయరంగానికి స్వల్పకాలిక రుణాలు క్రింద ఇచ్చినట్లు శ్రీ రెడ్డి తెలిపారు

తాలూకాలోని 26 కోఆపరేటివ్ సొసైటీలు స్వల్పకాలిక రుణాలివ్వటం ద్వారా ప్రజల అవసరాలను తీర్చగలవన్నారు.

ఈ రుణాలను 1976 జనవరిలోపలూలు చేయటం జరుగుతుందని శ్రీ రెడ్డి తెలిపారు.

గోదావరి ఖనిలో గూండాల అరాచక చర్యలు

గోదావరిఖని, జనవరి 1

కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా యీ నెల 26 న జరిగిన పెద్ద ప్రజా ప్రదర్శనను చూచి గంగానెత్తిలెత్తిన కాంగ్రెసు వాదులమని చెప్పుకొనే గూండాలు అరాచక చర్యలను సాగిస్తున్నారు

ఎట్టణంలోని అశోక్‌నగర్, లాల్ బహదూర్ నగరిలలో ఆవిష్కరించిన అరుణజెండాలను తీసివేసి రాత్రిపూట కాంగ్రెసు జండాలను అక్కడ ఎత్తారు.

పోలీస్ స్టేషనుకు కొంచెం గజాల దూరంలో వున్న సుత్తి కొడవలి జండాపైపున్న నేల మట్టానికి కోసి ఎత్తుకుపోయారు ఇనుముతో తయారుచేయబడిన సుత్తి కొడవలిచిహ్నాన్ని చిత్తుకొట్టి నాలుగు రోడ్ల కూడలిలో పోలీసు బలగాలదెబ్బల్ల పడవేసి వెళ్ళిపోయారు.

దొంగ చాటుగా ఈ గూండాలు జరిపిన అరాచక చర్యలను పట్టణ ప్రజానీకం గర్హించింది

పాసిస్టుశక్తులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కాంగ్రెసు కమ్యూనిస్టుపార్టీలు కలసి పని చేస్తుండగా పట్టణంలో కాంగ్రెసు పేరుతో ఇటువంటి చర్యలకు పాల్పడటాన్ని అరికట్టవలసిందిగా జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పి ప్రభాకర్ ఒక పకటనలో కాంగ్రెసు నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

కొచ్చిన మేయరుగా ఇండిపెండెంట్ ఎన్నిక

కొచ్చిన్ జనవరి 1

కొచ్చిన్ మునిసిపల్ కార్పొరేషన్ మేయరు, డిప్యూటీ మేయర్లుగా వరుసగా ఇండిపెండెంటు, మున్సిఫ్‌విగ్ అభ్యర్థులు ఎన్నుకోబడ్డారు

మేయరు పదవికి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పీతాంబరన్‌కు 16 ఓట్లు రాగా, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ శేషాద్రికి 24 ఓట్లు వచ్చాయి. అలాగే ప్రస్తుత డిప్యూటీ మేయరు (కాంగ్రెసు) మున్సిఫ్‌విగ్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు

వెంకటాపురంలో పైపాకో పురుగు

వెంకటాపురం, జనవరి 1

భద్రాచలం డివిజన్‌లోని వెంకటాపురం రైతు శ్రీ రవ్వ రత్తయ్య మిర్చి, వర్జీనియా తోటల్లో పురుగుల నివారణకు మందులుపట్టి, వాటివల్ల వుపయోగం కన్పించక విసుగెత్తి, వంటకు వూర్తిగా నష్టంవచ్చే ఎరిస్టిక్ పర్లో అదుంగా మొలీకను నియమించి పురుగుకో పైన పేరుతో తోటల్లో పురుగుల నివారణకు వూరుకొన్నారు

ఐ యన్. టి.యు.సి. నాయకుని మృతి

హైదరాబాదు జనవరి 1

దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘం (ఐ ఎన్. టి యు సి) ప్రధాన కార్యదర్శి శ్రీ పి శ్రీరామమూర్తి నేడిక్కడ రైల్వే ఆస్పత్రిలో మరణించారు

ఆయన వయస్సు 56 సంవత్సరాలు. భార్య బిడ్డ, ఏడుగురు పిలలువున్నారు.

కానూరులో ప్రభుత్వ కాలేజి విద్యార్థుల సేవ

విజయవాడ, జనవరి 1

ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 70 మంది కానూరులో ఎదలోజాలపాటు నిర్వహించిన యన్. యస్. యస్. శిబిరం నేటితో ముగిసింది.

విద్యార్థులు నాలుగు వర్గాలుగా రోడ్డు వేశారు. 200 మీటర్ల కంకరను చెట్లునాటారు వేలు రూపాయల విలువ ల మందులు ప్రజానీకానికిఅందిచ్చారు. కానూరు,పునాదిపాడు మధ్యకల గండి వూడ్చారు.

శిబిరం ముగింపుసందర్భంగా "ఈనాడు" దినపత్రిక చీఫ్ ఎడిటరు శ్రీ వి. రామారావు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సమాజంపట్ల బాధ్యతతోవ్యవహరించాలని, డిగ్రీలతోపాటు ప్రపంచ జ్ఞానాన్ని అభివృద్ధిచేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హనుమూరెడ్డి సభకు అధ్యక్షతవహిస్తూ భాస్కరరావు పేటలో విద్యార్థులు పనిచేయటానికి ఒక కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు

యన్. యస్ యస్. ప్రాజెక్టు అసిస్టెంటు శ్రీ వెంగయ్య శిబిరం నిర్వహణకు పంచాయితీ సర్పంచ్ శ్రీ దేవభక్తుని వెంకటేశ్వరరావు శ్రీ డి గంగాధరరావు, శ్రీ ఇ వెంకటరత్నం ప్రభృతులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానంతరం విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

నకిలీ బంగారం తాకట్టుపెట్టి రు. 3 వేలు కాజేత

విజయనగరం, జనవరి 1

విజయనగరం కోఆపరేటివ్ బ్యాంకులోనకిలీ బంగారం వస్తువులు తాకట్టుపెట్టి మోసం రు. 3 వేలు కాజేసిన పటనతెలియవచ్చింది

శ్రీ వసుమూర్తి రాజారావు, శ్రీమతి వసుమూర్తి సత్యావతి, శ్రీమతి వగ్గినాగమణి తదితరులు 1970 సం॥లు, డిసెంబరు నెలల్లో ఉంగరాలు, గాజులు, నాగరం వగైరా వస్తువులు బంగారం పూతపూసిన వాటిని తాకట్టుపెట్టినట్లు తెలుస్తోంది

అనుమానంతో పైవ్యక్తులకొరకుఅమాకీయగా వారు యిచ్చిన అడ్రసులు సరైనవి కావని తెలియవచ్చింది.

ఆ వస్తువులు గీటుకు బంగారంవలె వున్నప్పటికీ లోపల రాగి వున్నట్లు తెలియవచ్చింది.

రెండవ టౌన్ పరిధిస్పెక్టర్ శ్రీ బాల కృష్ణ, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పై వాగ భూషణం కేసు దర్యాప్తు చేస్తున్నారు

అంతరి రైల్వే దొంగల ముఠా అరెస్టు

విజయనగరం సమీపంలోగంగకోడుకొండ రైల్వే స్టేషన్ వద్ద జి. 8 నెలలకలవచేసే నేవిమా సిగరెట్లు దొంగిరించిన ద

పెనుగొండలో టెలిఫోన్ ఉద్యోగుల మహాసభ

పెనుగొండ జనవరి 2

జనవరి 11, 12 తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండలో రాజమండ్రి టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ మహాసభలు జరుగుతున్నాయి

ఈమహాసభలలో జాతీయ శాంతి-తపాలా కార్మిక సమాఖ్య మాజీ ఉన్నత కార్యదర్శి శ్రీ డి జ్ఞానయ్య, శాంతి తపాలా కార్మిక అగ్రనాయకుడు శ్రీ ఓం ప్రకాష్ గుప్తా పాల్గొంటారు 1949 లో తలపెట్టిన పన్నెండవ సంవత్సరంగా జరుగుతున్న యీ సభలకు సీనియర్ జనరల్ మేనేజరు శ్రీ గుప్తా సలీయజ్ శ్రీ మజరుకునకొగు ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొంటున్నారు.

12 వ తేదీనరిగే బహిరంగ సభను రాష్ట్రీయపంక్షేమశాఖమంత్రి శ్రీ భట్టంశ్రీరామమూర్తి ప్రారంభిస్తారు

ఆ బహిరంగ సభలో 30 సంవత్సరాల క్రితమే శాంతితపాల కార్మికోద్యమానికి సేవ చేసినతర్వాత, నేటికి సంయుక్త సంచాలకులు యంత్రాంగపు జాతీయ సమితి కార్యదర్శిగా ఎన్నికైన పంపర్శంగా శ్రీ ఓం ప్రకాష్ గుప్తను సత్కరిస్తున్నారు సిల్వర్ పేకను అయనకుఉపహారిస్తున్నారు

పోస్టాఫీసు శాఖలో ఎనిచేస్తున్న శ్రీ భట్టం శ్రీరామమూర్తి సతిమణి శ్రీమతి సత్యవతి యీ సిల్వర్ ప్లేట్‌ను సర్కార్కు అర్పిస్తున్న బహూకరిస్తారు

ఈ మహాసభల నిర్వాహకులలో స్థానిక ఎం ఎల్. ఎ శ్రీ పంకా సత్యనారాయణ ఎం ఎల్ సి శ్రీ నెక్కంటి జనార్దనరావు (ఇన్కమ్స్) తదితరులు ప్రముఖులు ఉన్నారు

11 12 తేదీలు రెండు రోజులూ కిలవు దినాలుగా ఏ తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలోని తంతి తపాల కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని భావించబడుతున్నది

20 పాయింట్ల - ఆర్థిక కార్యక్రమం, అత్యవసర పరిస్థితి పాసిస్టు వ్యతిరేక ఉద్యమంలో ట్రేడ్ యూనియన్లపాత్ర మున్నగు అనేక ముఖ్య సమస్యలు యీ మహాసభలలో చర్చకు వస్తాయి

సమాచార ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్‌లో

హైదరాబాద్, జనవరి 1

హైదరాబాద్‌లోని సమాచార ఉద్యోగుల సాంస్కృతిక, సంక్షేమ సంఘం జరిగిన సర్వసభ్య సమావేశంలో 1976 సంవత్సరపు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ సి కె ఆచార్య, ఉపాధ్యక్షులుగా శ్రీ టి రామచారి, కార్యదర్శిగా శ్రీ ఎం సుబ్రహ్మణ్యం సంయుక్త కార్యదర్శిగా శ్రీ డి చిన్నికృష్ణ, కోశాధికారిగా శ్రీ జె గౌతంరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు యస్ శ్రీనివాసరావు యస్. హెచ్ హుసేన్, పి సదాశివరెడ్డి, అబ్దుల్ అలీఖాన్, జి నరసింహారెడ్డి, శ్రీమతి డి. రమాదేవిలు ఎన్నికయ్యారు

సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ యస్ వి. వి గోపాలకృష్ణ నూతన కార్యనిర్వాహక వర్గాన్ని సభ్యులకు పరిచయం చేశారు

కార్యదర్శి శ్రీ సోమసుందరరావు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.

ప్రధాన పోషకులు శ్రీమతి రాజ్యంసిన్హా కొత్త కార్యనిర్వాహకవర్గాన్ని అభినందించారు.

వార్షిక క్రీడా పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు.

భారత భూగర్భ పటం

భూగర్భ సర్వే డైరెక్టర్ జనరల్ వివరణ

హైదరాబాదు, జనవరి 2

భారత భూగర్భ సర్వే సంస్థ భారత దేశం మొత్తం 8 40 142 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో యింతవరకు 5,68 069 చదరపు కిలోమీటర్ల ప్రాంతపు క్రమబద్ధమైన భూగర్భ పటాన్ని తయారు చేసినట్లు డైరెక్టరు జనరల్ శ్రీ వరదన్ నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు

12వ సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన భారత భూగర్భ సర్వే సంస్థ కొనసాగించిన కార్యకలాపాలను సమీక్షిస్తూ, ఆ సంస్థ ప్రపంచంలోనే రెండవ పెద్ద సంస్థ అని తెలిపారు.

స్వాతంత్ర్య సముపార్జన కాలానికి అవసరం నిబ్బంది కేవలం 100 మంది కంటె తక్కువగానే వున్న యీశాఖ ఇప్పుడు దేశంలోవున్న పెద్ద శాస్త్రీయ శాఖల్లో ఒక శాఖగా అభివృద్ధిచెందిందనీ, యిప్పుడు ఈ శాఖలో 1000 మందికి పైగా శాస్త్రవేత్తలు 12 వేలమంది సిబ్బంది పనిచేస్తున్నారనీ ఆయన తెలియజేశారు

1947 48 సంవత్సరంలో రు 15 లక్షలు మాత్రమే వ్యయం అయ్యే ఈ శాఖఖర్చు 1975-76 సంవత్సరంలో రు 18 కోట్లకు పెరిగిందనీ ఆయన తెలిపారు

ఖండసారి ఫ్యాక్టరీలకు చట్టం వర్తింపు

హైదరాబాద్, జనవరి 2

రాష్ట్రంలో పనిచేస్తున్న ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలను ఆంధ్రప్రదేశ్ చెరుకు సరఫరా, కొనుగోలు చట్టం పరిధి క్రిందకు తెస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిసెంబరు 27 న అర్డినెన్సును జారీ చేసింది

రాష్ట్ర కార్మిక మంత్రికి మెమొరాండం

మెకనైజ్డ్ బోటు డ్రైవర్లు, లస్కర్ల సంఘ నాయకులు చెప్పారు

హైదరాబాద్ జనవరి 1

మెకనైజ్డ్ బోటు డ్రైవర్లకు, లస్కర్లకు ఒక చట్టాన్ని రూపొందించి ఇతర కార్మికులు పొందుతున్న సౌకర్యాలను వీరికి కూడా కల్పించవలసిందిగా ఆంధ్ర మెకనైజ్డ్ బోటు డ్రైవర్స్ అండ్ లస్కర్స్ కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ మల్లాడి స్వామి రాష్ట్ర కార్మిక మంత్రికి మెమొరాండం సమర్పించారు

ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి చర్యలకు వివరించేందుకుగానూ కార్మిక శాఖ సహాయకార్యదర్శి నిత్యరలో సమావేశం కగలనని శ్రీ అంజయ్య హామీ యిచ్చారు

సర్వ సేవాసంఘం కార్యకలాపాల పునరుద్ధరణ

పానాల్ (వార్తా) జనవరి 2

అఖిలభారత సర్వసేవా సంఘం కార్యకలాపాలను వెంటనే పునరుద్ధరించాలని సంఘం ట్రస్టీలు నిర్ణయించారు

ఏమైనా సంఘం సభ్యులెవరూ ఏ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడంగాని లేక ఏ పార్టీలోనైనా చేరడంగాని జరగబాడదని గతనెల 30 న యిక్కడి జరిపిన ఒక సమావేశంలో వారు నిర్ణయించారు

గత మార్చిలో బీహార్ ఆందోళనలో పాల్గొనే విషయంపై సంఘంలో తలెత్తిన చీలిక అనంతరం అధ్యక్ష వినోబాభావే చేపట్టిన 'మౌనవ్రతం' కొనసాగినంతవరకు ఎటువంటి కార్యకలాపాలను చేపట్టకుండా 'మౌనం' పాటించాలని ఆ సంఘం నిర్ణయించింది



రేడియో

ఆదివారం జనవరి 4
శక 1897 పుష్య 14

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె).

6.00 వందే మాతరం; 6-10 భక్తిరంజని - భగవద్గీత; 6.55 కొత్తపాట; 7-15 జానపద గేయాలు; 7-45 చిత్రసీమ 8-30 టి ఆర్. సుబ్రహ్మణ్యం - గానం; 9.00 నాటకం; 9.45 ఈ మధ్యనే పాట; 9.50 చిత్రసీమ; 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 టి ఆర్. సుబ్రహ్మణ్యం - గానం. 1.00 చిత్రసీమ, 2.10 బాలవినోదం, 3.00 సంక్షిప్త శబ్దచిత్రం. 5.30 ఈపాట నేర్చుకుందాం. 5.45 టి ఆర్ సుబ్రహ్మణ్యం-గానం. 7.45 ఈనాటి విషయం. 8.00 చిత్రసీమ. 8 30 గెస్ట్ ఆఫ్ ది మంత్. 9.30 'జ్ఞానదేవ చరిత్ర' హరికథ; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె)

6.00 వందే మాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - తిరుప్పావై - సప్తపది, అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 7 15 జానపద గేయాలు; 7-30 చెణుకులు. 7.35 సుప్రసిద్ధ సంగీతం. 7.45 చిత్రతరంగిణి; 8 25 తెలుగు ప్రసంగం. 8 30 బొమ్మరిల్లు 9-00 నాటకం; 11 45 ఉన్నత పాఠశాలకు; 1.00 చిత్రతరంగిణి. 2-10 మర్ల సూర్యనారాయణమూర్తి - గానం, డి పాండురంగరాజు-వయొలిన్, కె శీతారామ్-మృదంగం. 3 00 సంక్షిప్త శబ్దచిత్రం - జీవనజ్యోతి, 3.30 కర్ణాటక సంగీతం; 5-45 హిందీ వారం 6-30 యువవాణి. 8.00 సరస సంభాషణ, 8.10 "సీతాపతిగారి సంసారం" దారావాహిక రూపకం. 9- 5 భారతభారతి, 9 30 హరికథ, 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322 8 మీ (936 కి. హె.)

ప్రసారము -

6.00 వందేమాతరం, సుప్రభాతం, మంగళధ్వని 6.05 భక్తిరంజని - తిరుప్పావై - సప్తపది, ఆదిత్య హృదయం, క్రైస్తవ భక్తిగీతాలు. పుష్పాంజలి, 7 35 సుప్రసిద్ధ సంగీతం - కె వి గోపాలకృష్ణన్ - గానం. 7.45 సినిమా పాటలు

ప్రసారము II

1.00 సినిమా పాటలు.

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.30 గిరిజనుల కార్యక్రమం - గిరిజనులు - నాటు - నేడు 6.55 ఉషఃకాంతులు 8 00 మనోరంజని (శ్రోతలు కోరిన పాటలు. 8 10 జానపద సంగీతంపై ఆధునిక పంగీత రీతుల ప్రభావం - ప్రసంగం. 11 10 వాతావరణసూచన ప్రసారసమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

కడప

(333-3 మీ 900 కి. హె.)

ప్రసారము I

6.00 వందేమాతరం; 6 40 సుప్రభాతాలు. 7.45 చిత్రాంజలి; 8 30 ఎత్తమండలి 9 30 అభిరుచి - శ్రోతలు కోరిన పాటలు.

ప్రసారము I

1 00 సంగీతామృతం - కూచిపుడి నాట్యం - గానం.

ప్రసారము - II

5.45 లలిత సంగీతం. 6.30 పల్లె ప్రపంచాలు - ఆహారంలో అకుకూరల ప్రాధాన్యత - టి అన్నపూర్ణ ప్రసంగం.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు జరిమానా

చాగల్లు జనవరి 2

పశ్చిమ గోదావరిజిల్లా చాగల్లు వి.వి.ఎస్ ఫ్యాక్టరీలోని డిప్యూటీ ప్లాంట్ మేనేజర్ శ్రీ వి హెచ్ సుబ్బారావు, కెమిస్టు శ్రీ డి సుబ్బారావుకు సుగరి కింద్రాలు అర్డర్సును దిక్కరించిన నేరానికిగాను ఒక్కొక్కరికి నాలుగు మాసాల కఠిన జైలు శిక్ష లేక రు. 500 జరిమానాను మేజిస్ట్రేట్ శ్రీయన్. సుబ్బారావు విధించారు.

ఈ కేసును జిల్లా కలెక్టర్ కోర్టులో దాఖలు చేశారు. నిందితులు జరిమానాను చెల్లించారు.

కృష్ణాజిల్లా స్థాయిలో ఏకపాత్రల, పాటల పోటీలు

విజయవాడ జనవరి 2

కంకిపాడు బ్లాక్ యువజన సమాఖ్య ఆధ్వర్యాన కృష్ణాజిల్లా స్థాయిలో 'ఏకపాత్రల'పాటల పోటీలు విజయవాడ తాలూకా కుందేరు గ్రామంలో జనవరి 27 న జరుగుతాయి

ఈ పోటీలలోపాల్గొనబోయేవారు ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వుండే ఏకపాత్రలను, పాటలను ఎన్నుకోవాలి. అందుకు భిన్నంగావున్న స్క్రిప్టులు ప్రదర్శనకు అంగీకరించబడవు ఏకపాత్ర ప్రదర్శన 15 నిముషములకు మించరాదు

పోటీలలో పాల్గొనదలచినవారు అయిదు రూపాయలు ప్రవేశ రుసుముతో స్క్రిప్టుతో సహా జనవరి 18 నాటికి సెక్రటరి గ్రామ యువజన సమాఖ్య కుందేరు, విజయవాడ తాలూకాకు పంపాలి

200 లీటర్ల సారాయి స్వాధీనం

విశాఖపట్నం జనవరి 2

ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా నుంచి విశాఖపట్నంజిల్లాలోని అరకులోయకు 3 సైకిళ్ళమీద తీసుకొస్తున్న 200 లీటర్ల దొంగసారాను విశాఖపట్నం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అతని సిబ్బందితో కలసి యిటీవల 27న స్వాధీనం చేసుకొన్నారు

లైసెన్సు లేకుండా నడుపుతున్న విదేశీ సారా షాపు నుండి 30 సీసాల బ్రాందీని సీస్కీని, అధికారు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా 10 మందిని అరెస్టు చేసి విజయనగరం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచి అనంతరం రిమాండ్‌లో వుంచారు

కాంగ్రెస్ పార్టీ 90 వ వార్షికోత్సవ సభ

తెనాలిలో

తెనాలి జనవరి 2

బలహీనవర్గాల ఇతర పేదల ఆర్థిక సామాజిక పురోగతిపైనా దేశ సుస్థిరత ఆధారపడి వున్నదని ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ నన్నపనేని వెంకటరావు ఇక్కడి అన్నారు

స్థానిక తండ్రిమోళి భవన్‌లో జరిగిన కాంగ్రెసు పార్టీ 90వ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు సభకు డి సనీ అధ్యక్షులు శ్రీ చింతయ్య అధ్యక్షత వహించారు

కాంగ్రెసు వాదులు దేశస్వాతంత్ర్యం కోసం ఎంత దీక్షతో పోరాడారో అంతే దీక్షతో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో పాల్గొనాలని ఆయన కోరారు

తెలా ఎమ్మెల్యే సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎమ్మెల్యే శ్రీరాములు, కాసన సెట్టులు శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు, శ్రీ పి దశరథరామయ్య శ్రీ ఆలపాటి సూర్యనారాయణ, శ్రీ ఆలపాటి ధర్మారావు, శ్రీ తూము లూరి సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

శ్రీ గొడవ కొండలరావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)



నేను నా కుటుంబం కోసం వివాయే కొంటాను.
వివాలో
పాలు ఎక్కువ,
మాల్ట్ ఎక్కువ
ఎటువంటి విధమైన
గోధుమ పిండిగాని, మైదాగాని లేవు.'

హెచ్చు పాల మూలంగా, హెచ్చు మాంసకృత్తులు సంప్రాప్తమౌతాయనీ, కండరాలను దృఢపరచడానికి ఈ మాంసకృత్తులు ముఖ్యమనీ సుచిత్రకు తెలియక పోవచ్చు. ఏ ఇతర మాల్టెడ్ పాల ఆహార పానీయం కన్న వివాలో హెచ్చు మాంసకృత్తులు లభిస్తాయి. గోధుమ పిండినిగాని, మైదానుగాని జీర్ణం చేసుకొనడం కష్టం కనుక, వివాలో గోధుమ పిండిగాని, మైదాగాని ఏమాత్రం లేవు. గోధుమ పిండి, మైదాలలో మూడో భాగం ఏమాత్రం కరగని రీతి ఉంటుంది. దీనిలో పౌష్టికతత్వం ఏమాత్రం లేదు.

వివాను కేవలం పాలు, బార్లీ మాల్ట్, గోధుమ మాల్ట్‌లతో చేసారు. వివాలోని అదనపు మాల్టోస్, సులభంగా జీర్ణం కావడమే కాకుండా, హెచ్చు శక్తినీ, పుష్టినీ సమకూరుస్తుంది. ఈ గుణాలన్నిటి మూలంగా, వివా పుష్టిని ఇవ్వగలదని మీ డాక్టరు ధృవపరచగలడు.

★ ఇటువంటి ఉత్పత్తిలో ప్రధాన పదార్థాలు షుమారు 46% మైదా, 27% మాల్ట్, 26% పాలు, ఇదే పరుసక్రమంలో ఉంటాయి.



వివా

మీ డబ్బుకు అత్యధిక విలువను చేకూర్చుతుంది.

జగజీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

UPSC Advt No. 1

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

1 One Marketing Executive Deptt of Family Planning Health & F P Min *(Post temp likely to continue on long term basis)*.
Pay Rs 2500-125/2-2750 Age Not exceeding 45 yrs, EQ (i) Deg of recog univ or equ qual (ii) 15 yrs exp in respon Managerial capacity, in the orgn & sales & marketing in the public or private Sector (iii) Admin exp
Posts at S Nos 2 to 6 in the Def Min
2 One SSO-I, Gas Turbine Res Estt Bangalore *(Post temp likely to continue indef)*
Pay Rs. 1100-50-1600 Age Pref below 40 yrs, EQ. II Cl deg in Mech/Aero Engg 4 yrs pract exp in a precision mech engg industry dealing with mnfctr/ fabrication of precision mech parts
3. One Principal Civil Hydrographic Offcr, Indian Navy *(Post temp, resvd for SC failing for ST & failing both unresvd)*
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300, Age Not exceeding 35 yrs EQ (i) II Cl deg in Engg or II Cl Master s deg in Maths or Geography or Geophysics (Must have studied Maths as one of the subjects in the Inter/Hr Sec exam in all cases). (ii) 4 yrs exp as incharge of a survey party or nautical chart compilation OR (i) Pass in the final exam of the Instn of Surveyors in Sub division 1(b) Hydrographic Surveying (ii) 5 yrs exp as qualified Surveying Offcr in recog Hydrographic Surveying
4 One Translation Offcr (Russian/English) *(Post temp resvd for SC failing for ST & failing both unresvd)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 40 yrs EQ (i) Deg or Dip in Mech/Elect/Telecom or Production Engg (ii) Dip or High Proficiency Cert in Russian Language (iii) 2 yrs exp of teaching Russian or translation/interpretation work from Russian into English & *vice versa*
5 One Lecturer in Geography Army Cadet College Pune *(Post temp likely to continue indef)*
Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised) Age Not exceeding 35 yrs EQ Good academic record with II Cl Master s deg in Geography 2 yrs teaching/res exp
6 Six Administrative Offcrs Gr II E-in-C s Branch AHQs *(Posts temp likely to continue indef & be made pmt eventually) (2 posts resvd for SC)*
Pay Rs 650-30-740-35-880-EB-40-960 Age Not exceeding 30 yrs EQ Deg of recog Univ 3 yrs admin exp in respon capacity in a Govt or Semi Govt orgn or in commrcl concern of repute
7 One Mineralogist (Jr) Geological Survey of India Steel & Mines Min *(Post pmt apptt on temp basis) (Resvd for ST failing for SC & failing both unresvd)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ (i) Master s deg in Physics or Geophysics or Geology or Applied Geology or Dip in Applied Geology of Indian School of Mines Dhanbad (ii) 3 yrs exp in X ray & Spectroscopy & other lines of Mineral studies incl res exp in these lines
8. One Asstt Executive Engr (Radio), Deptt of Lighthouses & Lightships, Shipping & Transport Min *(Post temp likely to continue indef & be made pmt eventually) (Resvd for SC)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ Deg in Telecom/Elect Engg with Radio Communications as a special subject
9 One Farm Supdt Central Cattle Breeding Farm, Hessarghatta (Bangalore) Agri & Irrig Min *(Post pmt apptt on temp basis)*
Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 (Revised) Age Not exceeding 35 yrs EQ (i) Deg in Vet Sc/Dairy/ Agri or Animal Husb (ii) Post grad trg in Animal Husb (iii) 3 yrs exp in mngment of pedigree herds
10 One Lady Lecturer in Eletrohics, Govt Polytechnic for Women, Chandigarh Admn *(Post temp likely to continue)*
Pay Rs 400-30-700-40-1100 Age Not exceeding 35 yrs EQ II Cl deg in Electronics & Elect Communication Engg 1 yr professional/teaching exp
11 One Sr Tech Asstt (Livestock), Drought Prone Area Programme Agri & Irrig Min *(Post temp likely to continue up to the end of 5th Five Year Plan) (Resvd for SC failing for ST & failing both unresvd)*
Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 35 yrs EQ Deg in Animal Husb or Vet Sc 2 yrs exp in Livestock dev
12 One Investigator (Statistics), Deptt of Family Planning DGHS Health & F P Min *(Post temp)*
Pay Rs 550-25-750-EB-30-900 (Revised) Age Not exceeding 30 yrs EQ (i) Master s deg in Statistics or Maths/Economics/Commerce (with Statistics) *OR* Deg with Maths/Statistics as a subject & 2 yrs post grad trg in Statistics at recog Instn (ii) 2 yrs exp of Statistical work involving collection analysis & interpretation of statistical data.
13 One Sr Tech Asstt Deptt of Company Affairs Law Min *(Post temp likely to continue indef)*
Pay Rs 550-25 750-EB-30-900 (Revised) Age Not exceeding 30 yrs EQ Chartered Accountant *OR* M Com (2nd Cl) *OR* B Com (2nd Cl) & a Law Deg

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE 2 2 76 (16 2 76 for candidates abroad Andaman & Nicobar Islands & Lakshadweep)

★ The above gives abridged information of posts etc For details and application forms write Secretary Union Public Service Commission New Delhi 110011 with unstamped self addressed envelope (23 x 10 cm) giving name of post item & Advt No No notice will be taken of Postal Orders enclosed with requests for application forms
★ Age on 2 2 76 (age concession for displaced persons SC ST & Govt servants unless stated otherwise)
★ Qualifications relaxable at Commission s discretion
★ Higher initial pay may be given according to qualifications
★ Fee in Indian Postal Order for Rs 8 (Rs 2 for SC & ST) to be enclosed with application duly filled in Candidates abroad pay fee to Indian Embassy

ABBREVIATIONS SC Scheduled Castes ST—Scheduled Tribes Resvd—Reserved EQ—Essential Qualifications

INDIAN FOREST SERVICE EXAMINATION, 1976
TO BE HELD FROM 29TH JUNE 1976
Notified on : 27th December 1975
Closing date 23rd February 1976 (8th March 1976 for candidates abroad)

ASSISTANTS' GRADE EXAMINATION, 1976
TO BE HELD FROM 8TH JUNE 1976
Notified on : 6th December, 1975.
Closing date 27th January 1976 (9th February 1976 for candidates abroad)

NATIONAL DEFENCE ACADEMY EXAMINATION, MAY 1976
TO BE HELD FROM 25TH MAY, 1976
Notified on : 22nd November, 1975
Closing date : 19th January, 1976 (2nd February 1976 for candidates abroad)

COMBINED DEFENCE SERVICES EXAMINATION, APRIL 1976
TO BE HELD FROM 27TH APRIL, 1976
Notified on : 15th November, 1975.
Closing date : 5th January, 1976 (15th January, 1976 for candidates abroad)

davp 560 (49)/75

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్స్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ - సి. రాఘవాచారి; ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ—520004. R. No 1138/57.